ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72128
Regd. No. H/SD-6. ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

ప్రజాభి ప్రాయానికి ప్రతిబింబం
ఆంధ్రజనత
తెలుగు ప్రజల దినపత్రిక
విశ్లేషిత వ్యాఖ్యలు యదార్థ వార్తలు.
మంచి గెటప్‌తో జర్నలిస్టుల ఆధ్వర్యంలో నెలవడుతున్నది. విడిప్రతి 20 పైసలు
ఏజన్సీ వివరాలకు మేనేజర్, ఆంధ్రజనత
లక్డీకాపూల్ హైదరాబాద్ - 500004

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

నాణ్యతకు, దార్ఢ్యానికి మన్నికకు గుర్తుంచుకోండి
గణేష్ రోలింగ్ షటర్స్
తయారుచేయువారు :
గణేష్ రోలింగ్ షటర్స్
(అండ్ ఇంజనీరింగ్ వర్క్స్)
నం.8-1024, కవాడిగూడ, సికింద్రాబాద్-3 ఫోన్: 77757

113310

సంపుటి : 15 సంచిక 102 • సికిందరాబాద్ 12—1—1975 ఆదివారం • 6 పేజీలు : 18 పైసలు

ఆకలిబాధ నిర్మూలనకు మానవజాతి ఏకాగ్రతతో కలిసి కృషి చేయాలి

"ఇక్రిజాట్" భవనాలకు శంకుస్థాపనచేస్తూ ప్రధాని ఇందిర ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 11

ఆకలి బాధను నిర్మూలించడానికి మానవజాతి సమస్తం ఏకాగ్రతతో కృషి చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఉద్బోధించారు.

ఈ విషయంలో ఆయా కూటములని గాని మూడవ ప్రపంచం నాల్గవ ప్రపంచం అని గాని ఆలోచించే అవకాశం లేదని అంతా కలిసి కృషి చేయాలని ఆమె అన్నారు.

పటన్ చెరువులో మెట్టపంటల పరిశోధనా కార్యక్రమం నిర్వహిస్తున్న అంతర్జాతీయ సంస్థ "ఇక్రిజాట్" భవనాలకు ప్రధాని శంకుస్థాపన చేశారు. తేమ తక్కువగా ఉండే భూములలో పంటల పరిశోధన సాగించే ఈ అంతర్జాతీయ సంస్థ అంతర్జాతీయ సహకారానికి, భావ వినిమయానికి దక్కిన ఉదాహరణ అని ప్రధాని అన్నారు.

జొన్నలు, బాజ్రా, సెనగలు, కందులు పంటను మెరుగు పరచడానికి ఇక్రిజాట్‌ను 1972 జూలై లో ఇక్కడ పని ప్రారంభించినది. వేరుసెనగ పంటనుకూడా వీరు పరిశోధన కార్యక్రమంలో చేర్చారు. తేమ తక్కువగా ఉండే భూములలో భూసారాన్ని పరిరక్షించడం, పెరుగుతున్న జనాభా అవసరాలకు పంటలద్వారా అధికంగా దిగుబడి సాధించడం ఈ సంస్థ పరిశోధనల ముఖ్యోద్దేశం

వ్యవసాయ రంగంలో కృషి చేస్తున్న అంతర్జాతీయ సంస్థలలో ఇక్రిజాట్ అరవది భారత ప్రభుత్వం దీనికోసం 14 వందల హెక్టార్ల భూమిని కేటాయించినది ఈ సంస్థ భవనాలు 1976 సంవత్సరాలలోనికి సిద్ధమవుతాయి.

ఈ సంస్థ కార్యక్రమాలకు భారతదేశం చాలా ప్రాముఖ్యాన్ని ఇస్తున్నదని ప్రధాని తమ ప్రసంగంలో అన్నారు భారతదేశం పెక్కు ఇతర దేశాలు ఈ సమస్యలను ఎదుర్కొంటున్నాయని పాటన్చెరువులో ఆహారసమస్య అతిముఖ్యమైనదని ప్రధాని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించినట్లయితే ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి సంబంధించిన ఇతరకార్యక్రమాలు చేపట్టడానికి వీలేర్పడుతుందని ఆమె అన్నారు.

వ్యవసాయానికి ప్రాముఖ్యం

శాస్త్రవేత్తల క్షేత్రపర్యటనల సమావేశంలో మాటాడుతూ తాము ఆహారం, బట్టలు, కొరతలను అధిగమించడానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి, మార్గాలు కనిపెట్టాలని వారిని కోరినట్టు ప్రధాని గుర్తుచేశారు. అంతర్జాతీయ సంస్థ అయిన ఇక్రిజాట్ వర్షపాతం అధికంగా ఉండే ప్రాంతాలలో జీవనదులు లేని ప్రాంతాలలో కర్షకులకు లాభం కలిగించే కొత్తవిజ్ఞానాన్ని అందించగలదని అన్నారు

తమ తండ్రిగారు వ్యవసాయానికి ఇస్తున్న ప్రాముఖ్యాన్ని గురించి చెబుతూ శ్రీమతి గాంధీ దేశంలోనూ బాయిదా వెడుతున్నదని వ్యవసాయానికి పరాధాన్యమిచ్చిన ఏవనినీ తర్వాత చూచుకుందామని అనడానికి వీలుపడదని ఆయన అనేవారని చెప్పారు. తేమ సారము తక్కువగా ఉన్న భూములనుండి ఎక్కువపంట పండించగలగాలంటే శాస్త్రసాంకేతిక విజ్ఞానానికి మాత్రమే అదిసాధ్యమని అన్నారు.

ఇక్కడే వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు వ్యవసాయ విశ్వవిద్యాలయాల కృషికి ప్రాధాన్యమేర్పడుతున్నదని అన్నారు.

మా శాస్త్రజ్ఞుల కృషి మాకు గర్వకారణంగానే ఉన్నదని ఆమె అన్నారు. అయితే ఇతర దేశాలవారి సహాయం, సహకారాన్ని స్వీకరించడానికికూడా మేము ఎల్లప్పుడూ సిద్ధమేనని అన్నారు

ముందుమాట

రామదాసు దాపురంలోని కార్మికవిద్యుత్పరికరాల కర్మాగారాన్ని గురించి పేర్కొంటూ స్వశక్తిపై నిలబడటానికి దేశం చేసున్న కృషికి అది ప్రతీక అని ప్రధాని అన్నారు అయితే పారిశ్రామికీకరణానికి భారతదేశం అతిరథమైన ప్రాధాన్యం ఇస్తున్నదనేవిమర్శలు వినిపిస్తుంటాయని పరిశ్రమాభివృద్ధిలో ఆరంభశూరత్వం ప్రదర్శించి తరువాత వ్యవసాయాన్ని అధ్యక్షక్షం చేయడానికి అని పురాణాలు ఎత్తిచూపాయని అన్నారు.

పాంద వ్యవసాయ పరిశ్రమలను దేవుడ్డి నందుకుకూడా విమర్శలు వచ్చాయి కాని 1966-67 లో అనావృష్టి రావడం తత్ఫలితంగా ఆహారోత్పత్తిలో 20 నుండి 25

(మిగతా 2వ పేజీలో)



పటాన్‌చెరువులో ఈ నెల 11 వ తేదీన "ఇక్రిసాట్" భవనానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం

25న గవర్నర్ ఖండూభాయ్ పదవీ విరమణ

హైదరాబాద్, జనవరి 11 (పిటిఐ)

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ఈ నెల 25వ తేదీన పదవీ విరమణ చేస్తున్నట్టు రాజభవన్ వారి శనివారపు ప్రకటనలో పేర్కొన్నారు.

గోదావరి బరాజ్ నిర్మాణానికి 35కోట్ల రుణం

ప్రపంచబ్యాంకుతో ఒప్పందం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 11

గోదావరి బరాజ్ నిర్మాణానికై 4 కోట్ల 80 లక్షల డాలరు (36 కోటి రూపాయలు) రుణంగా ఇవ్వడానికి ప్రపంచబ్యాంకు అనుబంధ సంస్థఅయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అంగీకరించింది. ప్రపంచ బ్యాంకు కూడా ప్రభుత్వం మధ్య కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి 1978 జూన్ వరకు రుద్రకేశ్వరం, మదూరు, విజేశ్వరం కాలువ సివిల్ పనులు రాళ్లి బరాజ్ మిగతా పనులూ రిజర్వులో వున్నది. 1979 జూన్ వరకు బరాజ్‌కు గేట్లను అమర్చడంతో కోట్లుపెట్టి నిర్మాణం పూర్తికాగలదు

కాకినాడకు వెళ్లి ప్రపంచబ్యాంకుతో చర్చించి తిరిగి వచ్చిన నలుగురు సభ్యుల బృందం సభినిధి వరంలో ఒక రాష్ట్ర షేచర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ జె. ఎ. మురి ఈ సమాచారాన్ని తెలిపారు యీ బరాజ్ నిర్మాణ వ్యయం మొత్తం 7 కోట్ల డాలర్లవరకు వుంటుందని ఆయన అంచనావేశారు

జయప్రకాశ్ ఉద్యమాన్ని దెబ్బకొట్టే యత్నాలు

మిశ్రా హత్యగురించి అధికారవర్గపు ప్రచారంపై అద్వానీ విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 11

కేంద్రమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా హత్యపై కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీచట్టం కింద బహిరంగంగా దర్యాప్తు జరపడానికై దర్యాప్తు కమిషన్‌ను నియమించాలని జనసంఘం అధ్యక్షుడు పార్లమెంటుసభ్యుడు శ్రీ అద్వానీ నేడిక్కడ కోరారు

ఈదుపన్నుల్యాన్ని ఆదికాంశంలో ఉన్న నారాలే యోచించాలని సామాన్యులు అనుకుంటున్నారని శ్రీ అద్వానీ పత్రికాగోష్ఠిలో అన్నారు.

పనులలో ఉన్న ఈఅవినీతులను, అన్యాయాలను తొలగించడానికి కమీషన్ దర్యాప్తు కమిషన్‌నైనా నియమించడం అవసరమని ఆయన అన్నారు.

కమిషన్ ఘర్షణను గురించిన వాస్తవ వివరాలు బయటకు రాకుండానే కాంగ్రెస్‌వారు ఈ సమస్యను తమ రాజకీయ ప్రయోజనాలకై వినియోగించుకొనజూచినట్లయితే అ ప్రయత్నం తిరిగివారికే తిప్పికొడుతుందని శ్రీ అద్వానీ హెచ్చరించారు.

మిశ్రా హత్య సాక్షుగా జయ ప్రకాశ్ నారాయణ్ నడుపుతున్న ఉద్యమాన్ని ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించేట్లు చేయడానికై అధికారపార్టీ చేయదగిన ప్రయత్నాలన్నీ చేస్తున్నదని శ్రీ అద్వానీ ఆరోపించారు

మిశ్రా హత్యను గురించిన దర్యాప్తు వివరాలు బయటకు రాకుండా చేసే ప్రయత్నాలు ప్రభుత్వానికే మరింత హానికరమౌతాయని ఆయన హెచ్చరించారు.

హింసాకాండ చెలరేగే పరిస్థితులు ఏర్పడ్డాయనీ, సమస్తిపూర్ సంఘటన అందుకు దోహదపడ్డాయనీ ప్రధాని అనడం సబబుకాదనీ, జయ ప్రకాశ్ ఉద్యమానికు బదులు అ హింసా విధానమేనని ఆయన అన్నారు.

ప్రధానిని చంపాలని ఏపార్టీ అయినా గులామ్ అలీ రాజాన్ని బలపరుస్తూ పయత్నిస్తున్నటయితే ఆ పార్టీని తరిమికొట్టడం మూతమే న్యాయంకానీ, వర్తిత పక్షాలను అ పతిష్ఠపాలు చేయాలనేయోచన సరియైనది కాదని ఆయన అన్నారు

లోక్‌సభకు అకస్మిక ఎన్నికలు జరిపే అవకాశాలపై శ్రీ అద్వానీ మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీకి రాజ్యాంగ రీత్యా న్యాయరీత్యా ఉన్న తమ పరిమాణాలనేవి ఎన్నడూ అడ్డురావనీ రాజకీయ పరిస్థితి దృష్ట్యానే అమె వెనకాడుతున్నారనీ వచ్చే ఏప్రిల్ మేనెలల్లో అకస్మిక ఎన్నికలు జరిపే యత్నాలు చురుకుగా సాగుతున్నట్టు తాను భావిస్తున్నానని దానికి సిద్ధపడవలసి వుంటుందా తమ పార్టీ శాసనాలను ఆదేశించామనీ అన్నారు.

మంగళూరు హార్బరుకు ప్రధాని ప్రారంభోత్సవం

మంగళూరు జనవరి 11 (పిటిఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 30 కోట్ల వ్యయంతో నిర్మించిన మంగళూరు హార్బరుకు ప్రారంభోత్సవం గావించారు.

కర్ణాటక రాష్ట్రానికి పెద నౌకాశ్రయం అవసరమని చాలా కాలం నుండి వున్న కోరిక పూర్తి అయినదని ప్రధానిఅన్నారు దగరే వున్న ఎరువుల కర్మాగారానికి హార్బరుకు సన్నిహిత సంబంధముకలదని, కుంద్రేముఖ ఇనుము ఖనిజం వినియోగానికి లెడర దశలో ప్రయత్నం జరుగగలదని ప్రధాని అన్నారు

కుంద్రేముఖ ఇనుముఖనిజం వినియోగానికి ఈ హార్బరుద్వారా ఎగుమతికి జపాన్ ప్రభుత్వంతో ఇదివరకే ఒప్పందాలు జరిగాయి వెయ్యి సంవత్సరాల క్రితం కూడా మన రేవులు వృద్ధదశలో వున్నటు దారితిక్రాధారాలున్నాయని రేవులు దేశపు కైతన్యానికు పతీకలని అమె అన్నారు.

ప్రపంచంలో ఇంధన సంక్షోభం జరుగుతూ ఆర్థికరంగం కిల్లోలికంగా వుందని ప్రధాని పరస్పర అవసరాలు ఆధారంగా ఇమిడి వున్నాయని రాజ్యలో మనదేశం వ్యవహరిస్తున్నదని ఈవిధంగా ఇమిడి సంక్షోభ ప్రభావాన్ని తగ్గించగలుగుతున్నామని అమె అన్నారు. సరైన పాలనాధిగ. అధికోత్పత్తిద్వారా మా తమే దేశ సమస్యలు పరిష్కారం కాగలవని ప్రధాని అన్నారు పజాశక్తి, పరిశ్రమల విజయానికి ప్రజాసహకారం అవసరమని అమె అన్నారు

హార్బరు పాలెకు మంజూరికి గట్టిగా కృషిచేసిన శ్రీ శ్రీనివాస మల్యయ్యకు అమె జోహారులర్పించారు.

పదిహేనవ శతాబ్దంలో అబ్దుల్ రజాక్ అనే పరిశోధకుడు మంగళూరు రేవు నుండే విజయనగర సామ్రాజ్యానికి చేరుతున్నాడు

తాను కమ్యూనిస్టులు దప్పినట్లు పిలుస్తున్నారంటూ పతిపక్షాలు చేసున్న విమర్శలను ప్రధాని నేడిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఖండించారు

దేశ పగ్రెస్సివ్ ఆలోచనలనుబట్టి విధానాలను రూపొందిస్తున్నాంకాని ఎవరుచెప్పినాపినడమంటూ వుండదని అమె స్పష్ట పరచారు

ప్రతిపక్షాలు ఐక్యసంగమం నేర్పరచడానికి ప్రయత్నిస్తున్నాయి. కాని అవి పోత్పత్తికి ఏంచేస్తారు విదేశాలకు విధాన మేమిటి? ఇవి ఆలోచిసే బదులో బదులే పడదు సరస్సరం పోటాడుకోవడం ప్రారంభిస్తారు అని అమె అన్నారు.

జాతి పునర్నిర్మాణ కృషి లో అందాపాల్గొనాలని వుద్బోధిస్తూ విద్యార్థులు తమ గురించి తాము చాలా దీర్ఘంగా ఆలోచించుకోవాలని అమె అన్నారు.

హిట్లర్ కాలంలో జర్మనీలో కొద్దిమంది కిల్పించినమువంటి పరిస్థితి యీనాడు మన దేశంలో వుందని పరిణామా లెట్లా వున్నా ప్రజాస్వామ్యాన్ని ఇబ్బందిపరచడమే వ్యతిరేక పక్షాలు తమ లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని అన్నారు.

సుమారు మూడుగంటల కార్యక్రమం తరవాత ప్రధాని బ్రిందావేంద్రంకు బయలుదేరారు.

మంగళూరులో ఎరువుల కర్మాగారంలో అమోనియా టిక్ మోటయ్యు తాగారానికి ప్రధాని శంకుస్థాపన జరిపారు

ఉపి చెల్లుబడివర్గాన్ని ప్రతిపక్షం ప్రభావాన్ని ప్రధాని తీవ్రంగా గర్హించారు.

ఇంధనదేశ విమోచనం అణుశక్తికి ప్రయోగం, ఉష్ణజలవిద్యుత్తుకు స్థిరమైన పునాదులతో ముందడుగువేసున్నామన దేశాన్ని బలహీనమైనదిగా చిత్రించడానికి చేసున్న ప్రయత్నాలన్నీ అమె ఖండించారు.

ప్రధాని ప్రసంగాన్ని శ్రీ టి. ఎ. పాయ్ కన్నడలోకి అనువదించారు

రేపు మాలీపురుకు వెళడానికి ప్రధాని బ్రేకఫాస్టం చేసుకున్నారు.

ఒక్క మార్క్సిస్టుపార్టీ కార్యాలయం వద్ద తప్ప పదికిలో మీటర్లదారిపొడవునా ఇందిరాగాంధీ జిందాబాద్ అని ప్రజలు నినాదాలతో స్వాగతం చెప్పారు

బలహీన వర్గాలకు జగజీవన్‌రామ్ సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 11

స్వీయాభివృద్ధికోసం బలహీన వర్గాలు కలసికట్టుగా పనిచేయాలని కేంద్ర వ్యవసాయ పరిపాలనాధికారి మంత్రి జగజీవన్‌రామ్ నేడు ఇక్కడ సలహా ఇచ్చారు.

షెడ్యూల్డు కులాలు ఇతర బలహీన వర్గాలు ఇన్నింటి పనిచేసి తమసమస్యలను పరిష్కరించుకోవడానికి కృషి చేసుకోవాలని అంతకుతప్ప బారి ఇబ్బన్నలకి వేరే మార్గంలేదని శ్రీ జగజీవన్‌రామ్ సూచించారు

నేడు రాజభవన్‌లో శ్రీజగజీవన్‌రామ్‌ను షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతులు ఇతర బలహీనవర్గాల సంఘాల ప్రతినిధులు కలుసుకొని తమ విజ్ఞాపనలు అందజేశారు.

జగజీవన్‌రామ్ రేపు ఢిల్లీ వెళ్లిపోతున్నారు.

యాత్రీకుల బస్సు బోల్తాపడగా 36 మందికి గాయాలు

సాంగ్లీ, జనవరి 11 (పిటిఐ)

ఇక్కడికి సుమారు వందకిలో మీటర్ల దూరంలోని మాచెంపట్ నిన్న ఒకయాత్రీకుల బస్సు ప్రమాదం సంభవించి రోడుకు పక్క మీటర్ల దిగువ ఉన్న పొలాలోనికి దొర్లి పడిపోగా అందలి కొంత మంది యాత్రికులు గాయపడ్డారు

కర్నాటకలోని తుమ్‌కూరు నుండి పోలీసు గార్డులు మరికొందరు శోభా సందర్శనకై ప్రత్యేక బస్సులో వచ్చిన సందర్భంగా యీ ప్రమాదంలో చిక్కుకున్నారు

వీరిలో కొందరికి తీవ్రంగా గాయాలయ్యాయి వారిని మార్గోవా ఆస్పత్రిలో చేర్చారు మిగిలిన వారికి స్థానిక అధికార సిబ్బందికి శ్రీ ఎ ఎస్. నాయక్ శ్రీ రామోదర్ విద్యాలయన్‌లో వసతి కల్పించారు

26న హైదరాబాద్ స్వాతంత్ర్యయోధుల ఫోరమ్ ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 11 (ఎ ఎన్ ఎస్)

జనవరి 26 రిపబ్లిక్ దినం నాడు హైదరాబాద్ స్వాతంత్ర్యయోధుల ఫోరమ్ నియమావళిని ఆమోదించడం జాతీయ పాయంగా ఫోరమ్‌కు రూపంలోకి తీసుకు వేయడం జరుగుతుంది పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో హోం మంత్రిగా పనిచేసిన దిగంబరరావు బందూ నాటి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ఈ ఫోరమ్‌కు పారంభోత్సవం చేసే అవకాశం కలదు.

నామ్‌పెన్‌లో బాంబు ప్రేలుళ్ళలో నలుగురి మృతి

నామ్‌పెన్, జనవరి 11 (రాయిటర్).

వేగంగా వెళుతున్న కారులనుండి కాంబోడియా రాజధాని అయిన నామ్‌పెన్‌లోని వివిధచోట్ల నిన్న బాంబులు విసిరిన ఫలితంగా నలుగురు మృతి చెందారు. మరి 19 మంది గాయపడ్డారు.

భారీయెత్తున వ్యవసాయ పనిముట్ల ఉత్పత్తికి కృషి

ఇంజనీర్లకు కేంద్ర మంత్రి జగజీవన్‌రామ్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 11

వ్యవసాయ పనిముట్లు భారీయెత్తున ఉత్పత్తిచేసి రైతాంగానికి సరఫరాచేయడం అవసరమనీ, కాంట్రాక్ట్ పనిముట్ల నమూనాలు రూపొందించాలనీ వ్యవసాయశాఖ మంత్రి జగజీవన్‌రామ్ నేడు ఇక్కడ ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు.

నాణ్యమైన వ్యవసాయ పనిముట్లు, యంత్రాల ఉత్పత్తి అయేటట్టుచూడడంలో వస్తువయాణాల నిర్ణయ సంస్థకు ఇంజనీర్లు తోడ్పడాలని ఇనస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ రాష్ట్ర కేంద్ర వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన చెప్పారు.

వ్యవసాయ, పారిశ్రామికీకరణంలలో దేశావసరాలకు తగినట్టుగా శిక్షణాకార్యక్రమాలు రూపొందితే ఉద్యోగావకాశాలు ఇక్కువగా ఉన్నాయనీ ఇంజనీరుపట్టాదు లేకే అవకాశం ఉండదని శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు.

తరతరాలుగా బాధ్యుపేసేవద్దతి ఇక రకంగా ఉన్నదని, కొత్తపద్ధతులు వాటికి అనుగుణమైన పనిముట్లు రూపొందించి, ఆ కార్యక్రమాలలో అత్యధిక సంఖ్యాకులు పాల్గొనే పద్ధతిలోనికి, ఉత్పత్తి పెరుగుతునాగే పారిశ్రామికవిధానాన్ని రూపొందించాలని ఇంజనీర్లకు ఆయన సూచించారు.

లిఫ్ట్ ఇరిగేషన్‌పద్ధతికి తక్కువ ఖరీదుతోకూడిన పంపుసెట్లు అభివృద్ధిచేయడం మొదలైన వాటిద్వారా వ్యవసాయాభివృద్ధికి ఇంజనీర్ తోడ్పడవచ్చని ఆయనఅన్నారు

అధునిక పారిశ్రామికీకరణంతో ఉత్పత్తి కార్యక్రమాలు శీఘ్రగతన సాగడానికి తోడ్పడే వ్యవసాయపనిముట్ల నమూనాలు రూపొందించడం ద్వారా కూడా తోడ్పడవచ్చని ఆయన అన్నారు. కరాటకలోని పులనాడు, పాండిచ్చేరి, వీశాఖలోని భోటాలాగపూర్ ప్రాంతాలలో ఏర్పాటు చేయతలపెట్టిన వ్యవసాయ పారిశ్రామిక ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రాష్ట్రాలకు తోడ్పడవచ్చని ఆయన అన్నారు

సారాయి కనుండి విద్యుదుత్పాదన మార్గాలను రైతాంగానికి చూపిస్తే ఇంధన సంబంధించిన ప్రస్తుత గడ్డుపరిస్థితి తొలగినట్టవుతుంది ఇంజనీర్లు తోడ్పడగలరని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

ఇదివరకు పరిశ్రమలకు కావలసిన అతిశీతల నీరు కనుక ఎగువమతి దేస్తూపోవడం హానికరమని ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సాంబ్. ఎస్. కేపగిరిరావు అధ్యక్షత స్థానిక సంస్థ ప్రసంగమూ పాల్గొన్నారు.

ముందు దేశవనరులను ఉపయోగించుకుని, ఆ తరువాత విదేశాలకు ఎగుమతి చేసే విధానాన్ని చేపట్టాలని ఆయన చెప్పారు.

మిశ్రా హత్య అమెరికా కుట్రలో భాగం: డాంగే ఆరోపణ

బాంబాయ్, జనవరి 11 (పిటిఐ)

బీహార్‌లో శ్రీ జయ ప్రకాశ్‌నారాయణ నాయకత్వం కింద జరిపిస్తున్న ఉద్యమం ద్వారా పదవి శ్రీమతి ఇందిరాగాంధీ పదుగ్యపడ నున్నదనే భయంతో ఎలిగించబడినదనే అమెరికా పన్నిన కుట్రలో శ్రీ ఎల్. ఎన్. మిశ్రా హత్య కూడా ఒక భాగమేనని భారత కమ్యూనిస్టుపార్టీ (డి పి ఐ) అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే అన్నారు

అమెరికాకు మిత్రులుగాని ప్రపంచంలోని ఏదేశ పభుత్వపు సుస్థిరతకైనా భంగం కలిగించడమే అమెరికా విధానమని ప్రెసిడెంటు పోరు సి ఐ.ఎ. ప్రధానాధికారి జరిపిన బహిరంగంగా ప్రకటించారని శ్రీ డాంగే అన్నారు.

ఇక్కడికు 70 కిలోమీటర్ల దూరంలో గల తుర్కులాలో సి పి. ఐ బీహార్ శాఖ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

బీహార్‌లో ప్రజల పీడనుపవసానుని కొనసాగుతున్న శ్రీ జయ ప్రకాశ్ సాగిస్తున్న ఉద్యమానికి సమాజసామాన్యానికి మద్దతు పెరుగుతూ వస్తున్నదని దీని ఫలితపు సభలకు దేశరాజకీయ దృక్పథంపై బాగా ప్రభావం కలగనున్నదని ఆయన అన్నారు.

దేగంపేటవద్ద ప్రధానికి వీడ్కోలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 11

శ్రీమతి ఇందిరాగాంధీ పోలీసు బందోబస్తు సత్యం విమానంలో నుంగు బాకం వెళ్లారు

ఎయిర్ శ్రీ ఎ. రూపాయిదేశాయ్ ముఖ్యమంత్రి శ్రీ చెంగలరావు ఎలుసీసి సిబ్బంది శ్రీ పి వి నరసింహారావు తదితరులు వీడ్కోలు ఇచ్చారు.

సాగిరాజీనామావార్త కేవలం నిరాధారం: ముఖ్యమంత్రి ఖండన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 11

దేవాదాయశాఖ మంత్రి శ్రీ సాగిసూర్యనారాయణరాజు తమ మంత్రిపదవికి రాజీనామా ఇచ్చారన్నటు పత్రికలలో వచ్చిన వార్త కేవలం నిరాధారమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ఆంధ్రభూమి ప్రతినిధితో అన్నారు.

అయోమయ పరిస్థితిని సృష్టించడానికి స్వప్రయోజనపరులు తెలివో ఇటువంటి పనులు చేస్తున్నారు. శ్రీ సాగి సూర్యనారాయణ రాజు "రాజీనామా ఇచ్చాడనే వార్త వెలువడింది" అని ఎదురు ప్రశ్నించారు.

మామూలుగా తన కార్యక్రమం ప్రకారం దేవాదాయశాఖ మంత్రి సత్యనారాయణరాజు అన్నవరం బయలుదేరారు

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు రాజీనామా చేసినట్లు తెలిసినదని విన్న వార్త వెలువడిన పిదప ఆదివారం శ్రీ సాగి సూర్యనారాయణ రాజు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసుకొని సర్వతోముఖాభివృద్ధి కృషిపై బయలేరారని తెలియజేసింది

శ్రీ రాజు తన రాజీనామాపై పట్టుదల వహించడంతోనే ముఖ్యమంత్రి సమక్షంలో అంగీకరించినట్లు సి.ఐ.ఐ తెలుపుతున్నది

నాగార్జునసాగర్‌లో కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు శ్రీ సూర్యనారాయణ రాజు తన రాజీనామాలేఖను ముఖ్యమంత్రి పంపించారు

ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయ పరిశోధనా సంస్థలకు కేంద్రపాలనపరిధిలోకి తేవడం, కాకినాడ సమీపంలో ఉన్న ఆయిల్ ఫెడ్ సంస్థను కేంద్రపరిధిలోకి తీసుకువెళ్లడం మొదలైన అంశాలపై ఆయన అసంతృప్తి వ్యక్తపరచారని తెలుస్తున్నది

ఆయన రాజీనామా చేయడానికి కారణాలు ఏమైనప్పటికీ ఆయన రాజీనామా ఆమోదించబడలేదని ఆయన ఇప్పటికీ మంత్రిగా కొనసాగుతున్నారని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆంధ్రభూమి ప్రతినిధితో అన్నారు.

లాల్ బహదూర్‌కు దేశప్రజల నివాళి

న్యూఢిల్లీ, జనవరి 11 (పిటిఐ)

లాల్ బహదూర్‌శాస్త్రి వర్ధంతి సందర్భంగా జాతి నేతాయనకు జోహారులర్పించి నివాళి దేశంలోని అనేక ప్రాంతాలలో ప్రార్థనలు సమావేశాలు జరిగాయి.

ఉపరాష్ట్రపతి శ్రీ జట్టి శేషగిరి, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ కేంద్ర కేబినెట్ మంత్రి డాక్టర్ కర్ణ్ సింగ్ అధ్యక్షులు శ్రీ జగన్ పట్టణాయక్ పార్టీ నేత కామరాజ్, సందర్శించారు తదితరులు ఆయనకు జోహారు అర్పించారు

నగరంలో బియ్యంమిల్లు నుండి 272 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం

హైదరాబాద్, జనవరి 11 (పిటిఐ)

హైదరాబాద్ నగరం కాంచాయిగుడా సర్కిల్ (కెపిగిరి) ఒక బియ్యంమిల్లుపై పౌరసరఫరాల అధికారులు దాడిచేసి 407 బస్తాల ఎండబియ్యాన్ని 27వ్వింటాళ్ళ బియ్యాన్ని, తొమ్మిది క్వింటాళ్ళ నూకలను స్వాధీనం చేసుకున్నారు వీని మొత్తం విలువ 70వేలరూపాయలు తమిల్లు మేనేజింగ్ పార్టనర్‌ను అరెస్టుచేసి రాత్రివేళ పోలీసుస్టేషన్‌లో కేసు రిజిస్టరు చేశారు.

రిపబ్లిక్ దినోత్సవం సమస్యపై ప్రత్యేక చర్చకు కేంద్ర నిబ్బంధి నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 11 (పిటిఐ)

కరువుపరిస్థితి చెలింపు సమస్యపై ఈ నెల 14వ తేదీనుండి 48 గంటల నిరాహార దీక్షతో దేశవ్యాప్తంగా ప్రత్యక్షచర్య జరపాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిర్ణయించారు

శ్రీ ఎన్ ఎం జోషి అధ్యక్షతన జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్యల ప్రతినిధుల సమావేశంలో ఈ నిర్ణయంగైకొన్నారు

20వ తేదీనుండి సూచనమేరకు పని స్థగించడం పారంభించాలని, 22వ తేదీన "నిరాహారదీక్ష" చేయాలని నిర్ణయించారు.

హిందీకి అంతర్జాతీయ భాషా ప్రతిపత్తి

సమితి పరిగణనకై అభ్యర్థన

నాగపూర్, జనవరి 11 (పిటిఐ)

ఐక్యరాజ్యసమితి భారత జాతీయ భాష అయిన హిందీని తన అధికార భాషలలో ఒకటిగా గుర్తించాలని ప్రపంచ హిందీ సదస్సు నేడు కోరింది.

ఐక్యరాజ్యసమితి అధికార భాషలలో ఒకటిగా హిందీని గుర్తించాలనే తీర్మానాన్ని విదేశాలనుండి వచ్చిన ప్రతినిధులతోసహా బలపరిచారు మారిషస్ యువజన సంక్షేమ క్రీడా వ్యవహారాల మంత్రి దయానందిలాల్ బసత్‌రాయ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని పతిపాదించారు ఫీజీ సెనెటర్ వినోబానందకుమార్ తీర్మానాన్ని బలపరిచారు.

మారిషస్ ప్రధాని శివసాగర్ రామ్‌గులామ్ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రపంచసంస్థ హిందీకి అధికార పతిపత్తి ఇవ్వాలని కోరారు. సమితిలో ఇది ప్రతిపాదనను తమ దేశం బలపరచగలదని ఆయన అన్నారు.

ఈ తీర్మానాన్ని సదస్సు ఆమోదించినప్పుడు భారత విదేశ వ్యవహారాలమంత్రి వై బి చవాన్ సభలో వున్నారు

ఐక్యరాజ్యసమితి హిందీని గుర్తించాలనే పతిపాదనను బలపరిచినందుకు పోలియా పతినిధివర్గ నాయకుడు డాక్టర్ ఎ పి దల్వాషెవ్, డాక్టర్ ఒడొలెనీ స్కాలీ చెకోస్లావాకియా) కపిల్ దేవ్ నిదిశాంబంధిత్ తీర్మానాన్ని బలపరిచారు

మారిషస్ ప్రధాని శివసాగర్ రామ్‌గులామ్ తీర్మానాన్ని బలపరుస్తూ

(మిగతా 2వ

పంచాంగం

ఆదివారం - జనవరి 12

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర మార్గశిర అమావాస్య. మధ్యాహ్నం గం. 3-50 నిం॥ల వరకు. తదుపరి పుష్య శుక్లపాడ్యమి పూర్వాషాఢ మధ్యాహ్నం గం. 1-08 నిం॥ల వరకు తర్వాత ఉత్తరాషాఢ. వర్జ్యం రాత్రి గం. 9-58 నిం॥ల నుండి గం. 11-39 నిం॥ల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ. స్పెక్యులేషన్‌కూ, గృహనిర్మాణమందు మార్పులకు శుభము కాదు.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, బహిరంగ సభలకూ శుభముకాదు.

వ్యాపారరంగం:- వెండి బంగారములు పాకులు. షేర్ల ధర తగ్గును. మూనె లు, మూనె గింజలు, పత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

ఆదివారం, జనవరి 12

అద్భుత సిద్ధాంతం

జయప్రకాశ్ ఉద్యమాన్ని తీవ్రంగా ఖండిస్తూ 28 మంది కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు తాజాగా ఒక సంయుక్త ప్రకటనవిడుదల చేసారు:- ప్రధాని శ్రీమతి గాంధీ గారు నియంతృత్వాన్ని అలవరచుకొంటున్నారనీ, తద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారనీ జయప్రకాశ్ చేసిన ఆరోపణలకు సమాధానంగా ఈ సంయుక్త ప్రకటన వెలువడినది:- తమ రాజకీయ ప్రత్యర్థిని బలంగా ఎదుర్కొనని అతడిఆరోపణల్ని సవాలుచేసే హక్కు కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులకు పూర్తిగా ఉన్నది:- జయప్రకాశ్ ఉద్యమాన్ని విమర్శించడం అపరాధం కాదు:- రాజకీయాలలో ప్రత్యర్థులు ఈ విధంగా తమ బలాబలాలను తెల్పుకోవడం ప్రచార సంగ్రామాలుసాగించడం ప్రజాస్వామిక జీవనవిధానంలో భాగం:- బాబే తాజా ప్రకటనచేసి 28 గురుమాన్యులు మితిమీరిన ఉత్సాహంలోపడి ఒక అద్భుత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు:- వాళ్ళవాదన ఇది:- ప్రజలపక్షాన మాట్లాడేహక్కు జయప్రకాశ్‌కు ఈషణ్మాత్రమూలేదు:- ఏ రకం ఎన్నికలలోనూ ఆయన ప్రజల చేత ఎన్నుకొనబడలేదు కనుక ప్రజానాయకుడనని చెప్పుకునే అర్హత ఆయనకులేదు:- తమతరవున వ్యవహరించగలిగే అధికారికమైన వకాలాను ఆయనకు ప్రజలెన్నడూ ఇవ్వలేదు:- ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రధాని శ్రీమతి గాంధీగారుసియంతఎలా అవుతారు:- స్వయం నాయకత్వాన్ని ఆరోపించుకున్న జయప్రకాశ్‌గారే దేశాన్ని నియంతృత్వం వైపు నడిపించాలని వృథాప్రయత్నం చేస్తున్నారు - ప్రకటనదారుల తర్కం అమోఘంగా ఉన్నదికానీ దాన్ని సవరదాకా సాగదీసే చివరకి ఏమౌతుంది - ఎన్నికలలో గెలిచిన వ్యక్తులుతప్ప ప్రజల తరవున మరెవ్వరూ మాట్లాడరాదంటే. ఎం ఎల్ ఎల: ఎం ఎల్ సిలు పార్లమెంట్ సభ్యులు మనహాయంకెవ్వరూ ఎటిపరిస్థితులలోనూ నోరెతడానికి వీలులేని వింత పరిస్థితి వచ్చిపడుతుంది:- ఆఖరికి ప్రజలుకూడాతమపక్షాన మాట్లాడడానికి వీలులేదు:- ఎంచేతంటే వాళ్ళు శుద్ధ ప్రజలు తప్ప ప్రజాప్రతినిధులు కారు కదా:- ప్రజల కర్తవ్యం ఒక్కటే:- పాలకులు పిలుపునిచ్చినప్పుడల్లా వచ్చి ఎన్నికలలో వోట్లు ఇచ్చి తమ ప్రతినిధులను ఎన్నుకోవాలి:- ఆ తరువాతవెనక్కి జార్లపడికూర్చోవాలి:- దేశాన్ని ఇష్టానుసారం పరిపాలించే తిరుగులేని హక్కు పాలకులకుఉన్నది ఎంచేతంటే ప్రజలు వోట్లిచ్చి గెలిపించారు కదా:- దురుపయోగమైనవన్నులు ప్రజల మీద విధించవచ్చు:- ధరలు పెంచవచ్చు:- ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నంచేయవచ్చును:- అదేమిటని అడిగేహక్కు ప్రజలకు లేదు:- ఎంచేతంటే, వాళ్ళేవోట్లిచ్చి గెలిపించారుకదా:- పాలకులు రాజ్యాంగానికి లోబడి పరిపాలించాలనేది నిజమేకాని తమ మార్గానికి రాజ్యాంగం అవరోధకరమైతే దాన్ని తమఇష్టానుసారం మార్చవచ్చు:- ప్రజలు వోట్లిచ్చి గెలిపించారు కదా:- ప్రజాపాతినిధ్య హక్కుకు ఇది అద్భుతమైన నిర్వచనం:- దీని ప్రకారం జయప్రకాశ్‌గారికి ప్రజల తరవున వ్యవహరించే హక్కు బొత్తిగా శూన్యం:- ఒక్కఎన్నికలోకూడా ఆయన నిలబడలేదు:- ఆయన ఎన్నడూ గ్రామ పంచాయతి సభ్యుడు కూడాకాదు:- అలాంటి వ్యక్తి ఒకమూలకూర్చోక ప్రజా ఉద్యమాన్ని లేవదీయడమేమిటి?

ఈసూత్రంప్రకారం నిర్ణయించవలసివస్తే గాంధీజీని సైతం ప్రజానాయకుడుగా నిరాకరించవలసివస్తుంది:- గాంధీజీతన రోజులలో ఎలాంటి ఎన్నికలలోనూ పాల్గొనలేదు:- కనీసం ఎం ఎల్ ఎ కూడా కాదు:- "మహాత్ము"డనే బిరుదు కూడా ఏ ప్రభుత్వమూ ఇచ్చినదికాదు:- అలాంటి అర్హత లేని వ్యక్తిదేశానికి నాయకత్వం వహించి ప్రజల్ని ముందుకునడిపించారు. కాంగ్రెసుపార్టీలో నాలుగాల సభ్యత్వం కూడా లేకపోయినా ఆపార్టికి మహానేతగా వ్యవహరించారు:- నేటి పార్లమెంట్ సభ్యుల నిర్వచనం ప్రకారం గాంధీజీ ప్రజా నాయకుడు కానేకాదు. అలాగంటే ఇంగితజ్ఞానం ఉన్నవారెవరైనా సమర్థించగలరా? జయప్రకాశ్ నారాయణగారికి గాంధీజీతో పోలికలేకపోవచ్చు:- ఐనప్పటికీ జయప్రకాశ్ నారాయణగారిని జాతీయనాయకుడిగా అనాడు గాంధీజీ సైతం గుర్తించారు:- ఇంత కాలానికి ఆయనకాంగ్రెస్ పెద్దల దృష్టిలో నామరూపాలు లేని అనామకుడిగా మిగిలిపోయారు:- తమ ప్రత్యర్థి జయప్రకాశ్‌ను విమర్శించే హక్కు కాంగ్రెస్‌వారికి ఉన్నది:- ఐతేఎవరైనాసరే ఇంగితజ్ఞానానికి తిలోదకాలిచ్చి విమర్శలు సాగిస్తే హాస్యాస్పదంగా ఉంటుంది:- జయ ప్రకాశ్ నారాయణగారివెనుక ఒక్కమనిషి కూడా లేకపోతే ఆయన ఉద్యమాన్ని చూసి కాంగ్రెస్ వారు ఇంతగా గంగవెర్రులెత్తడం దేనికి.

చెన్నారెడ్డి ప్రకటనపై విద్యార్థి నాయకుల ఆగ్రహం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11

విద్యార్థి నాయకులు సమాజానికి అరిష్టంగా తయారయినవారని వుత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ చెన్నారెడ్డి చేసినవ్యాఖ్యపట్ల వుస్మానియా యూనివర్సిటీ కాంపస్ కాలేజీల విద్యార్థి నాయకుల సమావేశం తీవ్ర నిరసనతెలియజేసింది.

దాదాపు 70 మంది విద్యార్థినాయకులు శ్రీ బి పుల్లారెడ్డి అధ్యక్షతన సమావేశమై ఆమోదించిన తీర్మానంలో విద్యార్థులతో తగవు పెట్టుకోవద్దనీ రాష్ట్ర రాజకీయాలలో జోక్యం కల్పించరాదని డాక్టర్ చెన్నారెడ్డిని హెచ్చరించారు. డాక్టర్ చెన్నారెడ్డి వ్యాఖ్య బాధ్యతారాహిత్యంగా ఉన్నదని ఈతీర్మానంలో విమర్శించారు.

రాష్ట్రంలో ప్రస్తుతంఅధికారంలోవున్న ప్రభుత్వం ప్రజా సమస్యల పట్లధోరణిలో మోరంగా విఫలమైనది, కాబట్టి ఇక్కడ బీహార్ తరహా పోరాటం ప్రారంభించడం అవసరమని ఈ సమావేశం అభిప్రాయపడింది. ఈ ప్రభుత్వం అనుదినం పెక్కు వాగ్దానాలు చేస్తున్నది. ఒకటికూడా అచరించడం లేదని ఒకతీర్మానంలో అన్నారు.

రాష్ట్ర ప్రజల ఆర్థిక స్థితి గతులను మెరుగు పర్చడానికి తెలుగు ప్రజలమధ్య నిజమైన సమైక్యతను సాధించడానికిగానీ ఈ ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి దర్శనైకాన పోవడంపట ఈ సమావేశం విచారం వ్యక్తం చేసింది.

విద్యార్థి నాయకుడు శ్రీ కాశిదాసు ప్రత్యేకంగా జారీచేసిన ఒక ప్రకటనలో డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటనలో గవర్నర్ చేసే ప్రకటనల హుందాతనం లోపించిందని ఆయన వ్యాఖ్యలు అనుచితమైనవనీ విమర్శించారు.

జనసంఘర్ష సమితి అధ్వర్యాన రాయ్‌పూర్‌లో ఊరేగింపు

రామ్‌పూర్, జనవరి 11 (పిటిఐ)

"జయప్రకాశ్ జిందాబాద్", "దేశ నాయకుడు జయప్రకాశ్" అని నినాదాలు చేస్తూ మూడువేల మందికి పైగా ప్రజలు నిన్న ఇక్కడ ఊరేగింపు జరిపారు.

జనసంఘర్ష సమితి అధ్వర్యాన జరిగిన ఆ ఊరేగింపులోఅత్యధిక భాగంవ్యవసాయదారులు, కొంతమంది కాంగ్రెస్ వాదులూ వున్నారు.

మొత్తం చతీస్‌గడ్ ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించాలనే తదితర కోర్కెలతో కలెక్టరుకు వారు విజ్ఞాపన పత్రం సమర్పించారు.

రాయ్‌పూర్ జిల్లా భూమి తనఖాబ్యాంక్ అధ్యక్షుడు పనుల కాంగ్రెస్‌వాది అయిన శ్రీ రనిరామ్ వర్మ ఆ ఊరేగింపులో వున్నారు. రైతుల కోర్కెలు వున్నాయి కాబట్టి ఊరేగింపులో పాల్గొన్నానని ఆయన చెప్పారు.

నిజామాబాద్ జిల్లాలో వాణిజ్య పన్నులద్వారా కోటిరూపాయల సేకరణ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 11

నిజామాబాద్ జిల్లాలో వాణిజ్య పన్నుల ద్వారా ప్రభుత్వానికి 1972-73 సంవత్సరంలో 12 లక్షల రూపాయలు, 1973-74 సంవత్సరంలో 120 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది.

ఈ ఆర్థిక సంవత్సరం ఆఖరువరకు ఈ ఆదాయం ఒకకోటి 50 లక్షల రూపాయలవరకు పెరగవచ్చని నిజామాబాద్ వాణిజ్య పన్నులశాఖ అధికారి శ్రీ రాజు చెప్పారు.

ఆధునిక పద్ధతులలో సస్య సంరక్షణకు కృషి

క్రిమిసంహారకాలపైన అధికంగా ఆధారపడ రాదని జగజీవన్‌రామ్ సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11

పంటల సంరక్షణకు సంబంధించిన సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతకలదని, మానవాళికి ప్రధాన ఆవశ్యకతలయిన ఆహారపదార్థాల విషయంలో గణనీయంగా అభివృద్ధిని సాధించిన రసాయనిక ఎరువుల వినియోగంవల్ల సస్య రక్షణ విషయంలో కొన్నిగొప్ప సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని కేంద్ర వ్యవసాయ నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఇక్కడ పేర్కొన్నారు.

శ్రీ జగజీవన్‌రామ్ నగర శివారులోకల రాజేంద్రనగర్‌లో సస్యసంరక్షణ కేంద్ర శిక్షణ సంస్థ భవనాలకు నేడు శంకుస్థాపన చేశారు.

పంటలకు వచ్చే వివిధరకాల చీడలు తెగుళ్ళ నివారణకు క్రిమిసంహార కాలను ఉపయోగిస్తున్నా ఈ రసాయనికాల విని యోగంవల్ల వివిధ రకాలుగా కాలుష్యం పెరిగిపోతున్నదని అందువల్ల పంటలకు, పశువులకు వివిధ రకాల క్రిమికీటకాలు తెగుళ్ళ నివారణకు ఇతర పద్ధతులనుకూడా అలోచించవలసిన ఆవశ్యకత పెరుగుతున్నదని ఆయన వివరించారు

క్రిమిసంహారకాలు: చాలావరకు విష మయమైనవి. క్రిమిసంహారకాల దట్టం నిబంధనాల అమలు ద్వారా వీని వినియోగాన్ని చాలా వరకు క్రమబద్ధంచేసి ఇతర రకాల అనర్థాలు సంభవించకుండా వినియోగించవచ్చునని పంటల రక్షణకు సంబంధించిన విజ్ఞానాన్ని సరికొత్తరీతిలో అభివృద్ధిపరచవలసిన ఆవశ్యకత కలదని కేంద్ర మంత్రి జగజీవన్‌రామ్ పేర్కొన్నారు.

కిత పంచవర్ష ప్రణాళికా కాలంలో మేలిరకం విత్తనాలు, ఎరువులు, నీటి సరఫరా విషయం మాత్రమే శ్రద్ధవహించారని పంటల రక్షణ విషయమై ఎక్కువ శ్రద్ధ చూపలేదని భవిష్యత్తులో వివిధరకాలతెగుళ్ళ వల్ల పంటలు నష్టంకాకుండా చేయడానికి ఏక్కువ శ్రద్ధ తీసుకొనవలసి వున్నదని కేంద్ర వ్యవసాయమంత్రి తెలిపారు. సస్య రక్షణకై మనదేశంలో ప్రస్తుతం మారు రకాల రసాయనికాలను వాడుతున్నామని వీనిలో 42 రకాలను మనదేశంలో తయారు చేస్తున్నామని. కొత్తరకం క్రిమిసంహార కాల తయారీ ప్రతిపాదనలు ప్రస్తుతం వివిధ దశలలో వున్నాయని రెండు మూడు సంవత్సరాలలో మరో 6 లేక 8 రకాల క్రిమిసంహారకాలు మనదేశంలోనే తయారు కాగలవని ఆయన అన్నారు.

ఎక్కువ దిగుబడి ఇచ్చే కొత్తరకం వంగడాలను మనం వుపయోగిస్తున్నందున కొత్తరకం తెగుళ్ళు క్రిములు పంటలకు వచ్చే అవకాశాలున్నాయని సాంకేతిక నిపుణత పంటల రక్షణకు ఆధునిక పద్ధతులను అనుసరించడంవల్ల ఈసమస్యలను అధిగమించగలమని జగజీవన్‌రామ్ తెలిపారు. యీ ఆవశ్యకతను దృష్టిలో పుచుకొనే వ్యవసాయ ఇంగేవన్ మంత్రిత్వశాఖ హైదరాబాద్ 1966 లోనే సస్యసంరక్షణ కేంద్ర శిక్షణ సంస్థను స్థాపించి పరిశోధనా కేంద్రాన్ని వెలకొలిచిందని యీ సంస్థను ఆగ్నేయ ఆసియాలోనే ఫ్రొఫెషనల్ ప్రాముఖ్యతగల పరిశోధనా కేంద్రంగా అభివృద్ధి పరచవచ్చని పొరుగు దేశాలవారికికూడా ఇక్కడ శిక్షణ అవకాశాలను కల్పించవచ్చని ఆయన అభిప్రాయపడినారు

యీ కేంద్రం పంటల రక్షణ విజ్ఞానాన్ని అభివృద్ధిపరచడం ద్వారా ఆహార స్వయం సమృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో మన దేశానికి వుపకరించగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు

యీకార్యక్రమాన్ని రాష్ట్రముఖ్యమంత్రి జె. వెంగళరావు అధ్యక్షత వహించారు. వివిధరకాల పంటలలో ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాలను కనుగొన్నందుకు దానికి తగ్గట్టుగా సస్యరక్షణ విధానాలను కూడా అభివృద్ధిపరచవలసిన అవశ్యకత ఏర్పడుతున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. సస్యరక్షణ విషయంలో రైతుల పట్ల శ్రద్ధ తీసుకొనాలని వ్యవసాయానికి సంబంధించిన ఇతర అంశాలకువలెనే పంటల రక్షణ వివిధరకాల తదుపరి పరిశోధన పద్ధతులను అశ్రమించి ముఖ్యమైతే ఉన్నాయని రసాయనిక ఎరువుల తర్వాత ఎక్కువ విలువైన క్రిమిసంహారకాలని పంటకువచ్చే తెగుళ్ళనివారణకు ఇవి అవసరమని ఆయన వివరించారు

ఆహార వ్యవసాయ సంస్థప్రతినిధి డైరక్టర్ జనరల్ రేజాక్రిస్ ప్రసంగిస్తూ ఆహారకొరతరోజురోజుకూ పెరుగుతున్నదని ఇటీవల జరిగిన ప్రపంచ ఆహారసదస్సు ఎరువులు క్రిమిసంహారకాల వుత్పత్తిని పెంచి ఆహారోత్పత్తిని పెంచడానికి కృషి చేయాలని కోరినదని తెలిపారు

సస్యసంరక్షణ కేంద్రశిక్షణ సంస్థ కార్యక్రమాలకూ తోడ్పడేసమితి అభివృద్ధి నిధి ఆహారవ్యవసాయసంస్థ పథకానికి ప్రారంభోత్సవంచేశారు. ఈ పథకంక్రింద సస్యసంరక్షణ శిక్షణ సంస్థకు అవసరమైన అధునాతన లేబరేటరీ పరికరాలు శిక్షణ సామగ్రిని అందజేస్తారు యీ యంత్రపరికరాల వినియోగంలోశిక్షణ ఇస్తారు. ఇక్కడి సిబ్బందికి విదేశాలలో శిక్షణ అవకాశాలను కల్పిస్తారు.

రాష్ట్రంలో భూదానయజ్ఞ బోర్డు ఆధ్వర్యాన భూముల పంపిణీ

హైదరాబాద్, జనవరి 11

రాష్ట్ర భూదానయజ్ఞబోర్డు తన అధీనంలోని భూములను పేదలకు పంచిపెట్టి కార్యక్రమాన్ని చేపట్టింది.

భూదాన యజ్ఞబోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ బి. మాణిక్యరావు ఇటీవల జనగామ తాలూకాలోని మేకలగుట, కె లాసపూర్, మర్రిపూడ, వరంగల్ తాలూకాలోని నారాయణగిరి, పర్కాల తాలూకాలోని దూదేకులపల్లి గ్రామాలలో పర్యటించి మొదటిదఫా కార్యక్రమంక్రింద భూములేని పేదలకు దాదాపు 850 ఎకరాలమెట్ట, మగాణి భూములను పంచిపెట్టారు.

ఈ భూములు పొందిన వారిలో వంద మంది హరిజన కుటుంబాల వారు, 50 మంది బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారు.

మేకలగుట్ట గ్రామంలో ఇళ్ల స్థలాల కోసం ఆరు ఎకరాల భూమిని బోర్డుపంచిపెట్టింది. యీ ఆరుఎకరాల. విస్తీర్ణంలో ఇళ్ళు నిర్మించిన తరువాత దానికి వినోబా నగర్ అని పేరు పెడతారు.

యీ విస్తీర్ణంలో 40 ఇళ్ళకు శంకుస్థాపన జరిగింది.

ఇంతవరకు పంచిపెట్టిన భూములను భూదాన బోర్డుకు లోగడ వద్దిరాజు రాజేశ్వరరావు, నెల్లుట్ల శేఖరరావు, దోన వెంకట ముత్యంరావు, రగునాథ్‌సింగ్, లింగాల వెంకట రంగారెడ్డి దానం చేశారు.

కేంద్ర వ్యవసాయ, ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఇంజనీర్ల సంస్థ రాష్ట్రశాఖ 37వ వార్షిక సమావేశానికి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

అంగోలా స్వాతంత్ర్య చర్చలు ప్రారంభం

లిస్బన్, జనవరి 11 (ఎ.ఎఫ్.పి)

అంగోలాకు స్వాతంత్ర్యం లభింపచేయడంపై లిస్బన్ ప్రభుత్వానికీ, అంగోలా విమోచనోద్యమ సంస్థల నాయకులకూ మధ్య దక్షిణ పోర్చుగల్ అల్వార్ వద్ద చర్చలు ప్రారంభమైనాయి అంగోలా విమోచనకై పోరాడుతున్న మూడు పక్షాల సంస్థలు నిన్న ప్రారంభమైన ఆ చర్చలలో పాల్గొన్నాయి.

అంగోలా విముక్తి సాధనా ప్రజా ఉద్యమసంస్థ నాయకుడు ఆగోస్టిన్హో నెటో, అంగోలా జాతీయ విముక్తి సంగమ నాయకుడు హాల్డిన్‌రాబెర్టో, సంపూర్ణ స్వాతంత్ర్య సాధనా జాతీయసంస్థ నాయకుడు జోనాస్ సావింబి ఆ చర్చలకు హాజరవుతున్నారు.

ఆ మూడు సంస్థల నాయకుల మధ్య త్రీవవిభేదాలవల్ల ఈ స్వాతంత్ర్య చర్చలు ఇంతవరకూ జరగలేదు మూడు సంస్థల ప్రతినిధులూకలసి పోర్చుగల్‌తో మాట్లాడాలని గత వారం మొరిటిసాసమావేశంలో అంగీకారం కుదిరింది.

పూర్తిగా స్వాతంత్ర్యం లభించేముందు మూడు పార్టీలూకలసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనేది ఆ సమావేశ ఆశయం

ఆ సమావేశం జరుగుతున్న హోటల్ చుట్టూ చేరిన పత్రికా విలేకరులనూ, ఫొటో గ్రాఫర్లనూ బెదరగొట్టడానికై పోర్చుగీస్ భద్రతాదళాలవారు గాలిలోకి కాల్పులు జరిపారు.

ఒక ఫొటో గ్రాఫర్‌ను అరెస్టుచేసి, అతనినుండి ఫిల్మ్ గుండె తీసుకున్నారు.

అన్ని రాష్ట్రాల్లో నూలుపరిశ్రమల రంగంలో టెలివిజన్ సెట్ల తయారీ అభివృద్ధికై పరిశోధన కేంద్రాలు

కేంద్రప్రభుత్వ విధానంపై ఎలక్ట్రానిక్స్ శాఖ సంయుక్తకార్యదర్శి డాక్టర్ రామ్‌కె.వేపా వివరణ

పూనా, జనవరి 11 (పి.టి.ఐ)

దేశంలో టెలివిజన్ సెట్ల ఉత్పత్తిని ప్రామాణిక మైనదిశలో లగు పరిశోధన రంగంలో అభివృద్ధి చెందించడానికివీలుగా ప్రతిరాష్ట్రంలోనూ టెలివిజన్ పరిశోధన అభివృద్ధి సాధక కేంద్రాలస్థాపనకై కేంద్ర ప్రభుత్వం పతి రాష్ట్రానికి 25 లక్షల చొప్పున సహాయం అందజేస్తున్నదని ఎలక్ట్రానిక్స్‌శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ రామ్ కె. వేపా వెడిక్కడ చెప్పారు.

"టెలివిజన్ మూలసూత్రాలు, వాటి పాత్యర్థిక ఉపయోగం" అనే అంశంపై వెడిక్కడ జరిగిన గోష్ఠి కార్యక్రమానికి ప్రారంభోత్సవంచేస్తూ డాక్టర్ రామ్ కె. వేపా పై విషయం చెప్పారు.

కొన్ని కేంద్రాలు ఈవరకే పనిచేస్తున్నాయనీ, మహారాష్ట్ర ప్రభుత్వం పూనాలో ఒక కేంద్రం ఏర్పాటు చేస్తున్నదనీ ఆయన చెప్పారు.

విదేశాలనుండి సాంకేతిక నిపుణులను పిలిపించుకొనకుండా, దేశంలోని సాంకేతిక శిక్షణ పొందిన యువ పారిశ్రామికులకు లగు పరిశ్రమలు స్థాపించడానికి ప్రోత్సాహం ఇవ్వాలని ప్రభుత్వం దృఢనిశ్చయంతో టెలివిజన్ పరిశ్రమ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వవిధానం ఇదేనని ఆయన అన్నారు.

అన్ని ప్రాంతాలలోనూ సమానంగా టెలివిజన్ పరిశ్రమను అభివృద్ధి చెందించడానికై ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన అన్నారు.

టెలివిజన్ సెట్ల నిర్మాణ వ్యయం బాలా హెచ్చుగా ఉండడాన్ని గురించి డాక్టర్ రామ్ కె. వేపా ముచ్చటిస్తూ ప్రభుత్వమూ టెలివిజన్ పరిశ్రమ కలసికట్టుగా పనిచేసి వాటి ధర తగ్గేటట్టుచూడాలనీ, అప్పుడే టెలివిజన్ కార్యక్రమాలు ప్రజలకు చేరువ కాగలుతాయనీ అన్నారు.

టెలివిజన్ కార్యక్రమాల నిర్వహణ అధిక వ్యయంతో కూడుకున్నదే అయినా టెలివిజన్ ద్వారా ప్రసారంచేసే జాతీయ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలో విశేషమైన సంచలనాన్ని కలుగచేసేవిగా వుండగలవని ఆయన అన్నారు

పూనాలోని ఎలక్ట్రానిక్స్ టెలిమ్యూనికేషన్ ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్ ఈ గోష్ఠి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

శ్రీ. బాయి. మ దాస పిలానీ రాజస్థాన్, న్యూఢిల్లీ, చండీగఢ్, అహమ్మదాబాద్, హైదరాబాద్‌లనుండి సుమారు 170 మంది ప్రతినిధులు ఈ గోష్ఠి కార్యక్రమానికి హాజరైనారు

ఈ గోష్ఠి కార్యక్రమం కన్వినర్ పూనాలోని ఎలక్ట్రానిక్స్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్ కో చైర్మన్ శ్రీ ఎస్ ఎమ్ నవర్ ఈ సందర్భంగా మాటాడుతూ ఇక్కడి తమ ఎలక్ట్రానిక్స్ కేంద్రం గత రెండు సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్స్ నిపుణులు, టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ల సంఘంగా వ్యవహరిస్తూ సాంకేతిక విషయాలపై ఉపన్యాసాలు, గోష్ఠులు, ఎలక్ట్రానిక్ పరికరాల ప్రదర్శనలు నిర్వహిస్తున్నారనీ, ఈ కార్యక్రమాలు సాంకేతిక నైపుణ్యం అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నాయనీ అన్నారు.

యాదగిరిలో ధర్మశాలకు శంకుస్థాపన

హైదరాబాదు, జనవరి 11

యాదగిరి దేవస్థానంలో వంద గదుల ధర్మశాలకు పుత్తూరు ప్రదేశ్ గవర్నర్ శ్రీ మర్రి చెన్నారెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు.

ఈ ధర్మశాల గుట్ట క్రింద కట్టబడుతున్నది.

ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

దేవాదాయశాఖ కమీషనర్ శ్రీ పురుషోత్తం నాయుడు ప్రభృతులు సభలో ప్రసంగించారు.

వచ్చేనెల నగరంలో నాటకోత్సవాలు

హైదరాబాదు, జనవరి 11

టంగుటూరి ప్రకాశం పంతులు పేరిట ఆడిటోరియమ్‌ను నిర్మించడానికై నిధులు సేకరించే నిమిత్తం అఖిల భారత తెలుగు సాంస్కృతిక సంఘం, విజయనగర్ కాలనీకి చెందిన "విజయధారతి" కళాసమితితో కలసి ఫిబ్రవరి రెండవ వారంలో తెలుగు నాటకోత్సవాలను జరుపాలని నిర్ణయం గైకొన్నది.

యీ నాటకోత్సవాలలో సామాజిక, చారిత్రక నాటకాలనుకూడా ప్రదర్శిస్తారు.

హిందీకి సమితి పరిగణనం విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

ఆర్. కింగ్ కెనడా డాక్టర్ క్యుయాడ్ జపాన్ అలిత్ అలితోంబా థాయిలాండ్ నేటి సమావేశంలో శ్రీ టి చవాన్ పసంగిస్తూ ఏ భాషకైనా అంతర్జాతీయ పరిగణన లభించడం ఆ భాష మాటాడే ప్రజల సాంస్కృతిక బలంపై ఆధారపడి వుంటుందని అందుల ప్రసంగించే హిందీ గదించిన పాధాన్యానికి మూలం దాదాపు 50 దేశాలలో నివసించే భారత జాతీయులని అన్నారు

విదేశాల ప్రతినిధులు కూడా నేడు హిందీలో చక్కగా మాట్లాడారు అంతర్జాతీయ ప్రసంగాలలో హిందీ స్థానం అనే అంశంపై గోష్ఠి జరిగింది దీనిలో పలువురు విదేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్ర హిందీ దర్శకులు హిందీని నేర్చుకొనేవిదేశీయులకు ఉపయోగకరంగావుండే విధంగా పరుచించిన పుస్తకాల సెట్‌ను ప్రసంగించిన హిందీ సదస్సుకు పాల్గొనే విదేశ ప్రతినిధులందరికీ బహుకరించారు

డైరెక్టర్ పోపాలిస్కీ నేడు మాట్లాడుతూ విదేశీయులు హిందీ నేర్చుకొనడానికివీలుగా తగిన సహాయం హిందీ లోపుస్తకాలు లేని నేపథ్యంలో పాల్గొన్న వక్తలు తెలిపారు

విదేశాలలోగల భారతదేశ రాయబారులు తమ జాతీయ భాషా హిందీని ప్రచారంచేసే అంగీకారంతో ప్రసంగాలు చేయడం దురదృష్టకరమని ఇవాన్ పతినిధివర నాయకుడు ప్రొఫెసర్ దొడ్ అన్నారు

విశ్వహిందీ సదస్సులో మాటాడుతూ శ్రీ దొడ్ భారతీయ రాయబారులు హిందీలో మాటాడడం అలవాటుచేసుకోవాలనితమకు హిందీ భాషా ప్రయోగాలతో నిండిన సంగతులు భారత రాయబారులు కార్యాలయాలకు [illegible] సత్వరపరిష్కారమైన సమాధానం [illegible] అన్నారు.

ఆకలిబాధ నిర్మూలనకు సమైక్య కృషి అవసరం

(1వ పేజీ తరువాయి)

కారణం వరకు తరుగు ఏర్పడటంవల్ల వెంటనే ఉత్పత్తిపెంచడానికి చర్యలు తీసుకోవడం తప్పనిసరి అయిపోయింది. అందుకే మేలిరకం విత్తనాలను, పద్ధతులను వాడవలసి వచ్చింది దానివల్లనే కొత్త మలుపు సాధ్యమైనది. అయితే ఆర్థిక వ్యత్యాసాల వల్ల సామాజిక ఉతికులు పెరుగుతాయని మాకు తెలుసు కనుకనే మెట్టప్రదేశాలు చిన్నపొలాలు అభివృద్ధికి పథకాలను వెంటనే చేపట్టాము మెట్ట ప్రాంతాలలో రాబడి తక్కువ ఈ ప్రాంతాలలో తరుగుదల ఏర్పడటంవలేళ్ల ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం ఉంటుంది అందుచేతనేమ తక్కువగా ఉండే ప్రాంతాలలో కూడా కర్షకుని ఆదాయం నిలకడగా ఉండటానికి చర్యలు వారంభించాము. ఈ ప్రాంతాలలో వ్యవసాయాన్ని అధునికం చేయాలి ఈ క్షేత్రాలలో ఈ సంస్థ సలహాలకోసం ఎదురు చూస్తున్నామని ప్రధాని అన్నారు

శాస్త్రజ్ఞుల బాధ్యత

భారతదేశంలో జనాభావిస్ఫోటం బాలా వైవిధ్యం కలిగిఉంటుంది ఎన్నో రకాల మొక్కలు పెరుగుతాయి. అమెరికానుకాని గొనకముందే ఈ దేశంలో వ్యవసాయపద్ధతులు వృద్ధిచెందినట్టు చరిత్ర చెబుతున్నది ఆ విజ్ఞానాన్ని ఇతరులతో పంచుకోడానికి భారతదేశం సిద్ధంగా ఉన్నది అని ప్రధాని అన్నారు.

భారతదేశంలో పప్పులు కూరగాయలకు మంచిపట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని ప్రధాని అన్నారు వరికొన్ని దేశాలలో నూనె గింజల్ని వినియోగం తగ్గించాలని అడుగుతున్నారు ఈ దేశంలో దాని తగినంత వినియోగం ప్రపంచ సగటుకంటే మూడో వంతుకు తక్కువ ఉన్నందున నూనె గింజల వినియోగాన్ని పెంచవలసిన అవసరం ఉన్నది ఈ సంస్థ పరిశోధనలలో వేరుసెనగపంటను దేర్చడం సంతోషించదగినవిషయం అని ఆమె అన్నారు

వ్యవసాయశాస్త్రజ్ఞులు, విస్తరణ కార్యకర్తలు అధునాతన పద్ధతులను అవలంబించడంవల్ల కలిగే లాభాలగురించి రైతులకు చెప్పాలని ఆమె అన్నారు

తర్వాత కొంతసేపుతూలోమాటాడుతూ ప్రధాని ఈసంస్థ పాముఖ్యాన్ని అక్కడి హాజరైన జనసామాన్యానికి వివరించారు మనదేశంకోసం ప్రపంచంలోని ఇతర దేశాలకోసం ఇక్కడి అవసరమైన పని జరుగుతున్నది శాస్త్

చిత్రభూమి

రష్యా భారత దేశాలు కలిసి నిర్మిస్తున్న రెండు చిత్రాలు

భారత దేశం, రష్యా సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రాలలో ఒకటి సగం తయారైంది. రెండవ దానికి సంబంధించిన తీర్పాట్లు పూర్తి అవుతున్నాయి

మొదటిది "రికి-విక్-తావి" అనే బాలల చిత్రం. రుడ్యార్డ్ కిప్లింగ్ కథ ఆధారంగా దీన్ని నిర్మిస్తున్నారు ఇది రెండు దేశాల నిర్మాతలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు

రెండవది కథా చిత్రం పేరు "సన్ రైజెస్ ఓవర్ ది గ్యాంజెస్" (గంగానదిపై సూర్యోదయం. దీని నిర్మాణం త్వరలో జరుగుతుంది.

ఈ రెండిందని గురించి ఇదవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొనడానికి ఢిల్లీ వచ్చిన ఎడుగురు సభ్యులు గల సోవియట్ ఫోర్ పతినిధివరం నాయకుడు ఐ. యస్. వోలోదిన్ తెలిపారు ఏ దేశ ప్రజల జీవితాన్ని ఆధారంచేసుకుని చిత్రం నిర్మించితే ఆ దేశంలోనే దాని షూటింగ్ జరపడం బాగుంటుందని ఆయనఅన్నారు.

* * *

కళా పరిమితులపై జానుసి వివరణ

వాణిజ్యపరమైన పరిమితులకు కట్టుబడి చిత్రాలు నిర్మించడంకన్న సైద్ధాంతిక కట్టుబాట్లకు లోబడి నిర్మించడమే మంచిదని పోలిష్ దర్శకుడు క్రిజ్‌తాప్ జానుసి అన్నారు.

కమ్యూనిస్టు దేశాలలో భావప్రకటనా స్వాతంత్ర్యం ఉంటుందా అని ఢిల్లీలో ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన అలా అన్నారు. జానుసి నిర్మించిన "ఇలామిచేవన్" అనే చిత్రం ఢిల్లీలో జరుగుతున్న ఇదవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శింపబడినది. జానుసి పత్రికల వారు అడిగిన ప్రశ్నలకు నిస్సంకోచంగా సమాధానాలిచ్చారు. జీవన ప్రమాణం ఎంత పెరిగితే కళలపట్ల ఆసక్తి అంత తగ్గుతుందని ఆయన అన్నారు. కళలోదరిత ప్రతిబింబించకపోవుటంచేతకళ చరిత్రలో ఒక భాగమని ఆయనఅన్నారు. అంటే వచ్చే పరిణామాలన్నిటికీ బాధ్యత మూలం కళదే కాదన్నారు. కళలోకూడా అభ్యుదయశక్తులు అభివృద్ధి నిరోధకశక్తులు ఉంటాయి అంతమాత్రాన కళాకారులం మనశక్తిని సమాజంపై మన పలుకుబడిని నిలిపేరి అంచనా వేసుకోవడం తగదని జానుసి అన్నారు.

* * *

హిందీ తమిళ చిత్రాలపై సింహళ ప్రతినిధి విమర్శ

భారత దేశంలో తయారవుతున్న హిందీ, తమిళ చిత్రాలను శ్రీలంక చలన చిత్ర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ పియసిరి గుణరత్నే చిత్రాలు అని వర్ణించారు. సింహళ ప్రజలు వాటిని చూడటానికి ఏమాత్రం ఇష్టపడటం లేదని ఢిల్లీలో విజ్ఞానభవన్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

త్రిమూర్తి చిత్రం పేరు "అభిమానవతి"

దూండి దర్శకత్వంలో త్రిమూర్తి బేనరుతో జి సాంబశివరావు, పి బాబ్జీలు నిర్మించిన చిత్రానికి "అభిమానవతి" అని పేరు పెట్టారు. అతిత్వరలోనే ఈ చిత్రం విడుదల కానున్నది

కోడలుపై అసూయతో, ద్వేషాన్ని పెంచుకొని, కొడుకు సుఖాన్నిగూడా ఆలోచించకుండా కోడలిని అతడికి దూరం చేయటానికి పాల్పడిన తల్లిని 'కొడలు' ఆత్మవిశ్వాసంతో ఎలా ఎదుర్కొనాలో చెప్పే చిత్రం "అభిమానవతి"

ప్రముఖ నటుడు కృష్ణ తొలిసారి పరస్పర విరుద్ధ మనస్తత్వాలుగల తండ్రీ కొడుకుల పాత్రల్ని నిర్వహించారు. తల్లిగా యస్. వరలక్ష్మి, అభిమానవతి కోడలుగా వాణిశ్రీ నటించారు. విలన్‌గా శరత్‌బాబు, కుమార్తెను పొగొట్టుకుని దిగులుతో కుమిలే తండ్రిగా ప్రభాకరరెడ్డి కొత్తతరహా పాత్రలో రావికొండలరావు, మాడా శ్యామ్‌బాబు, సీతారాం, పమీల, జి జి కమల నటించారు. 'శుభ' కథా నాయకురాలి తల్లి పాత్రను వహించింది.

మాటలు: కె. రామలక్ష్మి, పాటలు: డాక్టర్ సి. నారాయణరెడ్డి. దాశరథి. అద్భుత సంగీతం: దశరథి సమకూర్చారు. ఈ చిత్రాన్ని శ్రీ విలిమ్స్ విడుదల చేస్తారు.

* * *

1973 ఫిలిం అవార్డుల నిర్ణయ సన్నాహాలు

రాష్ట్రంలో చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి పథ ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు నిదర్శనంగా ఈసారి చలనచిత్రాల అవార్డులను వీలైనంత త్వరలోనే ప్రదానం చేయడానికి సన్నాహాలు ప్రారంభమైనవి 1973లో తయారైన చిత్రాల ఎంట్రీలను ఆహ్వానించడం ఎంట్రీలు రావడం కూడా జరిగింది జడ్జీల కమిటీ సభ్యులు ఈ నెల 27వ తేదీ నుండి ఈ చిత్రాలను పరిశీలించి అవార్డులకు అర్హమైన వాటిని నిర్ణయిస్తారు.

అవార్డుల ప్రదానంతోపాటు రాష్ట్రంలో నిర్మాణమవ చిత్రాలకు సబ్సిడీ ఇచ్చివేయడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రంలో నిర్మితమైన అన్ని చిత్రాలకు ఇదివరకు 50 వేలు, ఇప్పుడు లక్ష రూపాయలు సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుంది.

ఈ సబ్సిడీ ఇంతవరకు ఏ చిత్రానికి నిరాకరించక పోయినప్పటికీ వాటిని కూడా నిపుణుల కమిటీ పరిశీలించే అవసరాన్ని ఉన్నది అవార్డుల నిర్ణయక కమిటీయే సబ్సిడీ కమిటీగా కూడా వ్యవహరిస్తుంది.

ఈ కమిటీకి మాజీ గవర్నర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షులు. శ్రీయుతులు గోదాశాస్త్రి తుర్లపాటి కుటుంబరావు శ్రీమతులు డాక్టర్ శ్రీదేవి, శ్రీ రాజ్యలక్ష్మి సభ్యులు.

ఢిల్లీలో తెలుగు కళాకారుల బృందానికి సన్మానం

ఢిల్లీలో జరుగుతున్న ఇదవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొనడానికి వెళ్లిన తెలుగు కళాకారులు, నిర్మాతలు, దర్శకులను ఢిల్లీ తెలుగు ఫిలిమ్ సొసైటీ ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ జనవరి 9వ తేదీ నాడు సత్కరించినవి

అదే రోజున తెలుగు ఫిలిమ్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవం కూడా జరిగినది సభకు ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు బుర్రా వెంకటప్పయ్య అధ్యక్షత వహించారు జమున షావుకారు జానకి గుమ్మడి వెంకటేశ్వరరావు రాళ్లబండి రామేశ్వరరావు దర్శకుడు కె బి తిలక్ నిర్మాతలు యు విశ్వేశ్వరరావు, జి హనుమంతరావు పాల్గొన్నారు.

బుర్రా వెంకటప్పయ్య మాట్లాడుతూ తెలుగు సినిమావారు తెలుగు సంస్కృతిని భారతదేశ వ్యాప్తంగా పరిచయంచేయడానికి తమ సినిమాల ద్వారా దోహదం చేసున్నారని అన్నారు. ఫిలిమ్ సొసైటీ కార్యదర్శి టి. ఆర్. రావు గత సంవత్సరంలో జరిపిన కార్యక్రమాలను వివరించారు. ఈ సొసైటిని 1973 డిసెంబర్‌లో జమున ప్రారంభించారు అప్పటి నుండి ఢిల్లీలో ఈ సొసైటి 18 తెలుగు చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేసినది. తెలుగు చిత్రాల ఉత్సవాన్ని కూడా ఏర్పాటు చేసినది. బి ఎన్. రెడ్డి, ఎ. నాగేశ్వరరావు శోభన్ బాబు, సి. నాగభూషణం ఈమని శంకర శాస్త్రి, కె రంగరామయ్యను సన్మానించినది.

కళాకారులు, దర్శకులు, నిర్మాతలు సముచితరీతిని ప్రసంగించారు.

* * *

శ్రీ సుధాచిత్రవారి తొలిచిత్రం ప్రారంభం

శ్రీ సుధాచిత్ర బ్యానరీతో ఎన్. ఎల్. జె. మనోహర్ నిర్మిస్తున్న తొలిచిత్రం జనవరి 26వ తేదీన వాహినీ స్టూడియోస్‌లో ప్రారంభమైంది బి. ఎన్. రెడ్డి స్విచ్ ఆన్ చేయగా, నిర్మాత డి. వి. ఎస్. రాజు క్లాప్ కొట్టారు. దర్శకుడు కె. వి. నందనరావు ముహూర్తపు షాట్‌ను పూజాపటంపైన, తొలిషాట్‌ను రోజారమణి పైన తీశారు.

నిర్మాతలు, రాజేంద్రప్రసాద్, యం. ఎన్. రెడ్డి, ఏ. రామన, పుండరీకాక్షయ్య, ఆనంద్, జి. వి. యస్. రాజు, బసవయ్య ప్రభృతులు, దర్శకులు సి. ఎస్. రావు కె. విశ్వనాథ్, పి. సాంబశివరావు, పేకేటి శివరాం, దాసరి నారాయణరావు, నటులు రాజబాబు, అల్లురామలింగయ్య నగేష్ మున్నగువారు నిర్మాతను, దర్శకుణ్ణి అభినందించారు.

ప్రభాకర్ రెడ్డి, షావుకారు జానకి, ఎస్. వరలక్ష్మి, ప్రమీల, రోజారమణి, చంద్రమోహన్ గీతాప్రసాద్, పేకేటి, జయకుమార్ అనిత నటవర్గంలో ఉన్నారు

సుబ్రమణ్యరెడ్డి యార్ కథ, మహారథి సంభాషణలు వ్రాశారు. సత్యం సంగీతం దర్శకుడు.

పెద్దపల్లిలో నిర్మించిన చిత్రం రష్‌ప్రింట్

పెద్దపల్లికి చెందిన పురుషోత్తమరావు స్వయంగా రచించి, దర్శకత్వం వహించి, నిర్మించిన "నవోదయం" విద్యావిషయక చిత్రం రష్ ప్రింటును డిసెంబర్ 20వ తేదీనాడు పెద్దపల్లి కాలేజి మైదానంలో ప్రత్యేక ఆహ్వానితులకు ప్రదర్శించారు పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జి. మురళీధర్‌రావు ప్రొజెక్టర్‌ను స్విచ్ ఆన్‌చేశారు. స్థానిక అధికారులు, ప్రజలు ఈ ప్రదర్శనకు హాజరైనారు.

ఆరంభంలో అసిస్టెంటు డైరెక్టర్ ఆర్ బి ప్రసాద్ యీ చిత్ర నిర్మాణంలో ఎదురైన చిక్కులను వివరించి దీన్ని పూర్తి చేయడంలో తోడ్పడ్డవారందరికీ కృతజ్ఞతలర్పించారు. చిత్రాన్ని త్వరలో పూర్తిచేస్తామని అన్నారు.

* * *

తెలుగు చిత్రాలకు మంచి గిరాకీ

ఇదవ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటైన ఫిలిమ్ మార్కెటింగ్ విభాగంలో తెలుగు చిత్రాలకు మంచి గిరాకీ లభించినది. ఆస్ట్రేలియా, టర్కీయా మొరాక్కో, టునీషియాతోసహా 14 పశ్చిమ ఆఫ్రికాదేశాల చిత్రాలనుకొన్నవి ఒక లక్ష 20 వేల రూపాయలకు అమ్ముడుపోయిన వాటిలో నాలుగు తెలుగు చిత్రాలు వున్నాయి. అవి:- "అలూరి సీతారామరాజు మోసగాళ్ళకు మోసగాడు' మంచివాళ్ళకు మంచివాడు, దేవుడుచేసిన మనుషులు. వీటికి అరబిలో సబ్‌టైటిల్స్ వేస్తారు.

* * *

007గా రాజేష్‌ఖన్నా

రాజేష్‌ఖన్నా 007గా నటిస్తున్న తొలి చిత్రానికి డిసెంబర్ నెలాఖరున బొంబాయిలో మళాబూట్‌స్టూడియోలో ముహూర్తం జరిగినది. రాజ్‌కపూర్ కాప్ కొట్టగా, బి. ఆర్. చోప్రా, కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

శ్రీ రామాంజనేయ యుద్ధం

శ్రీ నారాయణా ఫిలింస్‌వారి "శ్రీరామాంజనేయ యుద్ధం" పౌరాణిక చిత్రాలను అభిమానించేవారికి తప్పనిసరి చూడవలసిన చిత్రం అనుటలో సందేహం లేదు. పాపు దర్శకత్వంలో ఈస్ట్‌మన్ కలరులో చిత్రం అపూర్వంగా రూపొందినది కదిరీపేరుగల ప్రసిద్ధ నాటకం ఆధారంగా నిర్మించిన ఈ చిత్రంలో పద్యాలు ముఖ్య ఆకర్షణలోగడ ఇదే కథతో ఒక చిత్రం కూడా వచ్చినది. అయితే చిత్రకారులలో బాపు అనుసరించిన మెరుగైన పద్ధతులు కారణంగా ఈ చిత్రం బాగారాజించినది "రామ నామం రామ నామం, రామశపథం, రామబాణం" మహిమలను యియాతి పిల్లలచేత మర్మమర్మ కీర్తి పజేసిన పదతి బాలా బాగున్నది ఆరుద్ర పాటలుగుపాటలు రామతత్వాన్ని సంపూర్ణంగా విదశపరచే విధంగా వ్రాశారు సుశీల, వసంత చక్కగా గానం చేశారు అన్నిటినిమించి బాలనటులు రాధ మురళి ఆడుతూపాడుతూ అభినయించిన రీతి మనోహరంగా ఉన్నది. చిత్రానికి అదనపు లిద్దరూ ఒక ప్రత్యేక ఆకర్షణ

రాముని పాత్రలో ఎన్ టి రామారావు మరోసారి అద్భుతమైన నటన ప్రదర్శించారు ఆంజనేయుడుగా అర్జునార్జున రావు మరోసారి గొప్పగా నటించి ఈ తరపు ఆంజనేయ పాత్రధారిగా స్థిరపడిపోయారు కె రంగరామయ్య మనోహరంగా పాడిన సాకేత సార్వభౌమా అనే పాటను ఆయన ప్రదర్శించిన అభినయం అద్వితీయం. సీతగా సరోజాదేవి శాంతిమతిగా జయంతి, యయాతిగా రూపిపాళ, విశ్వామిత్రుడుగా ముక్కామల వారుడుగా జాంతారావు తదితరులు పాత్రోచితమైన నటన ప్రదర్శించారు. నారదుని పాటలను బాలమురళీకృష్ణ చక్కగా పాడారు. మాధవపెద్ది పద్యాలను భావయుక్తంగా చదివారు. యస్. పి. బాలసుబ్రహ్మణ్యం కూడా కొన్ని పద్యాలను చక్కగా చదివారు. ఇందులో 20 పాటలు 21 పద్యాలు, ఒక దండిగా, ఒక కోరస్ ఉన్నందున సంగీత ప్రియులకు విందు కలుగుతుంది. మహదేవన్ సంగీతం. ముఖ్యంగా నేపథ్య సంగీతం తక్కువ వాయిద్యాలతో మరింత మృదువుగా వుంటే ఇంకా బాగుండేది. కె. యస్ ప్రసాద్ రంగుల ఫొటోగ్రఫీ బాగున్నది ముఖ్యంగా యుద్ధ సన్నివేశంలో ఆయన ఇచ్చిన లైటింగ్ బాగుంది. సెట్టింగులు భారీగా వున్నాయి. యస్ యస్ లాల్ ట్రిక్ ఫొటోగ్రఫీలో సహజత్వం లోపించినది మాయ నృత్యం, సుగ్రీవుని ముప్పు జయకుమారి చేసినన్నృత్యం భారీ చిత్రంలోనా కొంత ఎబ్బెట్టుగానే వున్నాయనకి తప్పదు.

చాలాకాలం తర్వాత వచ్చిన ఆకర్షణీయమైన ఈ పౌరాణిక చిత్రాన్నిదమ్ సత్యం నిర్వహణలో పొట్టూరి వెంకటరాయణ ఉమామహేశ్వరరావు నిర్మించారు. సౌజన్య చిత్రకోసం ఎస్.ఎస్.ఎస్ ఎ పి వారు విడుదల చేశారు

ఢిల్లీ ఉత్సవానికి రాయ్ చిత్రం

సత్యజిత్‌రాయ్ కొత్త చిత్రం "పోనార్ కెల్లా"ను ఢిల్లీ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో సమాంతర విభాగంలో ప్రదర్శిస్తారని తెలుస్తున్నది.

ఎగ్జిబిషన్ పోలో మ్యాచ్
&
బినన్ వైఫ్స్ వెల్ఫేర్ అసోసియేషన్
ప్రత్యేక రాఫిల్
రాఫిల్ డ్రా
జనవరి 15 తేదీ ఉదయం 8-30 కు
సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరుపబడును.
(R-5545)

ఆహా! సాకే మాల్టెక్స్ బాలా రుచిగలవి ఎందువలనంటె వాటిలో మాల్ట్ ఉంది!

తాజా, కరకర, మిగతా వానికన్నా వేరైన రుచి—వహ్వా!

వాటి వేరైన రుచి ఎందువలనంటే వానిలోని మాల్ట్ వల్లనే— మాల్టెక్స్ బిస్కట్లు జీర్ణానికి తేలిక మరియు సమృద్ధమైన పోషక పదార్థాలు కలిగినవి.

ఎన్ని తిన్నా ఇంకా మరీ మరీ తినాలని పిస్తాయి. వానిలో మాల్ట్ వలన.

ఐ.ఎస్.ఐ. సీలుతో మాల్టెక్స్ బిస్కట్లు నాణ్యత ధృవపరుపబడిన బిస్కట్లు.

సాకే బిస్కట్లు

సుఫల సాధించిన అధికోత్పత్తి, గ్రామాభివృద్ధి-

దిగ్విజయమే!

ఎఫ్. సి. ఐ.
మరియు
వ్యవసాయశాఖ వారి

సహకారముతో "సుఫలగ్రామ" పథకము క్రింద ఈవిజయము సాధించబడినది. నెల్లూరు కొట్టాల గ్రామస్తులందరు అధిక దిగుబడి పంగడములతో సుఫల వాడి అధికోత్పత్తి, ఆర్థికాభివృద్ధి సాధించినారు. మీరుకూడ సుఫల 15:15:15. మరియు యూరియా వాడి అధికోత్పత్తిచేసి ఆర్థికాభివృద్ధికి తోడ్పడండి.

సుఫల 15:15:15-నత్రజని, భాస్వరము మరియు పొటాష్ కలిగిన మిశ్రమ రసాయనిక ఎరువు.

అన్నిపైర్లకు అమూల్యమైన ఎరువు - సుఫల 15:15:15

మార్కెటింగ్ విభాగము
దిఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)
ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్
10-178, ఫతేమైదాన్‌రోడ్, హైదరాబాద్-500004

సుఫల

kiron-FCI-1

ఈవారం గ్రహబలం

12-1-1975 నుండి 18-1-1975 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఏ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ 1-9-1113/20, దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి

కేతువు, వృషభంలో
శని మిథునంలో,
రాహువు వృశ్చికంలో,
శుక్రుడు, 14 వరకు
రవి ధనుస్సులో,
బుధ శుక్రులు, 14 నుండి
రవి మకరంలో,
గురుడు కుంభంలో,
చంద్రుడు ధనస్సు, మకరం,
కుజం, మీనంలో

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1
ఏప్రిల్ 15 మే 14 మధ్య పుట్టినవారికి)

ఈ వారం మీ కెంతో ప్రోత్సాహాన్ని అందజేస్తుందని చెప్పవచ్చు మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలన్ని నిర్విఘ్నంగా నెరవేరుతాయి ఉన్నతస్థాయి గల మీ మిత్రుల సహకార సహకారాలవల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ ముందుకు పోగలుగుతారు ఈ భారమంతా మీ చేతికి ఏలో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది మీ కుటుంబమందలి వ్యక్తులకి విలువైన వస్తువులను కొనుగోలు చేయగల్గుతారు. స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు అనుకూల ఫలితాలనిస్తాయి [illegible] నాయకులు సమాజంలో తమ పలుకుబడి పెంచుకొన గల్గుతారు. గురు శుక్ర వారాలలో మీ కేవైనా శుభవార్త లందవచ్చు.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2
మే 15 జూన్ 14 మధ్య పుట్టినవారికి)

ప్రస్తుతం మీ రేవిషయంలోనూ తొందరపాటు చూపడం మంచిదికాదు ప్రయాణాలు చెయ్యేప్పుడు జేబుదొంగలపట్ల అప్రమత్తంగా ఉండడం అవసరం. బాహాటాలు నడిపేవారు ఏమరుపాటున ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త వహించవలసి యుంటుంది మీరీ వారంలో తలపెట్టుకున్న కొన్ని పనులు శుక్రశని వారాలలో విజయవంతం కాగల అవకాశముంది కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పై అధికారులవల్ల మాటరాకుండా జాగ్రత పడడం అవసరం. ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది

మిథునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3
జూన్ 15 జూలై 14 మధ్య పుట్టినవారికి)

మీ ఆర్థిక పరిస్థితి సర్వ సాధారణంగా మీకు తృప్తి నియగలదిగానే ఉంటుంది కాని మీరు ఎంత వదనుకున్నా అనవసరపు ఖర్చులు చేయవలసియుండడం మీ మనస్సుకు కొంత అందోళన కలిగిస్తుంది ఈ వారంలో మీ కేవిషయంలోనూ ప్రత్యేక [illegible] విషయంలో [illegible] వాయకులు [illegible] చివరి అడుగడుగునా ఏదో అటంకాలే ఎదురౌతూ ఇండవచ్చు మీ వృత్తి వ్యాపారాల్లో మీరు ఊహించని రీతిలో సమస్యలు ఎదురయ్యే సూచనలున్నాయి ఏ విషయంలోనూ నిగ్రహం కోల్పోకుండా వ్యవహరించడంవల్ల చాలా వరకు సమస్యలను పరిష్కరించుకొన గల్గుతారు.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష
జూలై 16 ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి)

పరిస్థితులు అందోళన కలిగించేవిగా కనబడవచ్చు. కాని యిబ్బందులన్నీ ఉప్పెనలా వచ్చి మబ్బుల్లా విచ్చుకొనిపోతాయి. అయితే మీరు ఏ విషయంలోనూ తొందరపాటు లేకుండా సమయానుకూలమైన నిర్ణయాలు తీసుకొనడంలోనే మీ సమస్యలన్నిటికి పరిష్కారం లభించగలుతుంది ఆరోగ్యం కొంత యిబ్బంది ఎర్పడవచ్చు. కాని త్వరలోనే ఆ యిబ్బంది తొలిపోతుంది మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలో జాగ్రత అవసరం. ఉద్యోగాలలో ఉన్నవారికి త్రిప్పటు, ఆలసట ఎక్కువగా ఉంటాయి వ్యాపారంలో లాభస్వాములతో చికాకులు వచ్చే సూచనలున్నాయి

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1
ఆగస్టు 15 సెప్టెంబరు 14 మధ్య పుట్టినవారికి)

గడచిన రెండు వారాలకన్నా ఈ వారం ఏ కొంతయినా మెరుగుగానే ఉండుందని చెప్పవచ్చు. మీరు తలపెట్టుకున్న కొన్ని పనులకు విఘ్నాలు ఏర్పడినా మరి కొన్ని కార్యక్రమాలలో మనవిజయం లభించడం వల్ల మీలోఉత్సాహం విజృంభిస్తుంది కొన్ని సమయాలలో మీరు తప్పనిసరిగా తగాదాలకు దిగవలసిన అవసరం ఉండవచ్చు ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నియగలదిగానే వుంటుంది రావలసిన డబ్బు సకాలంలో తప్పక చేతికి అందుతుంది కోరు వ్యవహారాలు అనుకూల ఫలితాలను ఇస్తాయి రాజకీయ నాయకులు కొంత వ్యతిరేకతను ఎదుర్కొనవలసి

(మిగతా 4వ పేజీలో)

విశాఖ, వరంగల్ జిల్లాల్లో 20 క్వింటాళ్ల గంజాయి అధికారుల స్వాధీనం

13 గ్రామాలపై దాడులు, 24 మంది అరెస్టు

హైదరాబాద్, జనవరి 11 (పి.టి.ఐ)

ఎక్సయిజ్ అధికారులు గత వారం రోజులలో వరంగల్, విశాఖపట్టణం జిల్లాల్లో వివిధ చోట్ల జరిపిన దాడులలో అక్రమంగా పండించిన సుమారు 20 క్వింటాళ్ల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి పంట, వ్యాపారం రహస్యంగా మొదలగు నేరాలకు పాల్పడిన 24 మందిని అరెస్టుచేశారు. ఎక్సయిజ్ సిబ్బందికి ఈ దాడులలో సి.ఐ.డి.లు, సానిక పోలీసులు తోడ్పడ్డారు.

వరంగల్ జిల్లాలో చీకోడు అగ్రహారం, కేసముద్రం మండలాల ఉప్పరగూడెం, అందాధర్మారం, ఎరిగెట్టి, పురుషోత్తమగూడెం గ్రామాలలో విశాఖపట్టణం జిల్లాలో దేవరపల్లి, బలపండి, జయంతిపురం, అప్పలరాజుపురం దెబ్బలపాలెం, ఇన్నగోగడ గ్రామాలపై దాడిచేసి ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి పంటను, వ్యాపారాన్ని, రవాణాను అంతర్జాతీయ ఉప్పందంత్రింద నిషేధించారు. ఉప్పందంతటా నిషేధం ఉన్నా మనదేశంలో పెక్కుచోట గంజాయి విరివిగానే లభిస్తున్నది. గంజాయి అక్రమ వ్యాపారంచేసేవారు కోట్లు గడిస్తున్నారు. దీనికి ఎక్కడా లెక్కలుండదు. కాబట్టి ఇది తరతరాలుగానే చలామణి అవుతున్నది.

గంజాయి అక్రమవ్యాపారంచేసేవారిని మరికొంత మందిని అంతరంగిక భద్రతా చట్టంక్రింద నిర్బంధించాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

తాడేపల్లిగూడెంలో మార్కెట్ నిర్మాణం

తాడేపల్లిగూడెం జనవరి 11

రాష్ట్ర మార్కెటింగ్ శాఖా మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ కోస్తా ప్రాంతంలో పర్యటన సందర్భంలో ఇటీవల ఇక్కడికి వచ్చారు. ఆయన ఈ సందర్భంలోస్థానిక స్వయపాయ మార్కెట్‌ను తనిఖీ చేశారు.

మార్కెట్ స్థాపనకు మాతన స్థలం ఎంపికగురించి స్థానిక వరకులతోనూ, రైతుల పతినిధులతోనూ చర్చలు జరిపిన అనంతరం పట్టాలవద్ద స్థలం కేటాయించడానికి దర్శలు గెకొనాలని మార్కెటు కమిటి చెయిర్మన్‌ను, మార్కెటింగ్ శాఖ అసిస్టెంటు డైరెక్టర్‌నుమంత్రిఆదేశించారు.

చక్కెర మిల్లులకు రుణ సౌకర్యంపై ఆంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 11 (పి.టి.ఐ)

ఈ సంవత్సరం చెరకు అడేకాలంలో చక్కెర ఫ్యాక్టరీలకు పరపతి సౌకర్యం సరిగా లభించకుండా ఆంక్షలు విధించినూ జాతీయమైన ప్రాముఖ్యాన్నిచ్చి రిజర్వ్ బ్యాంకు ఉత్తర్వు చేయడంవల్ల కొంత చక్కెరమిల్లు యజమానుల సంఘం ప్రకటించింది.

హృదోగ నిరోధానికి నువ్వుల నూనె వాడకం

న్యూఢిల్లీ, జనవరి 11 (పి.టి.ఐ)

ఆహారంలో ఆవనూనె, కొబ్బరి నూనె ఎక్కువ వాడితే రక్తంలో కొవ్వుపదార్థం (కొలెస్టరల్) పెరిగి పోతుంది కాని నువ్వులనూనె వాడితే ఇది తగ్గుతుందని సుప్రసిద్ధహృదోగ చికిత్సా నిపుణురాలు డాక్టర్ ఎస్ పద్మావతి చెప్పారు.

రక్తంలో కొవ్వుపదార్థం పెరుగడం వలన గుండె జబ్బు వస్తుంది.

గుండెజబ్బునకు మూల కారణాలలో కొవ్వు పెరగడం ముఖ్యమైనదని ఆమె చెప్పారు.

జాతీయసైన్సు అకాడమీ ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో పసగిసూ ఆమె పై విధంగా చెప్పారు.

గుండెజబ్బు రాకుండా జాగ్రత్త పడటానికి గైకొనవలసిన చర్యలను గురించి ఆమె చెబుతూ, లావెక్కకుండా చూచుకోవాలని, పోషకాహారం ఎక్కువగా ఉండే ఆహారాన్ని మితంగా భుజించాలనీ పొగ తాగరాదనీ చెప్పారు.

ఇటీవల ఇక్కడ ప్రదర్శన గావించిన యం. చన్నారెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ నారాయణ కృష్ణ భక్త బృందం వారి సాంఘిక నాటిక కార్యక్రమానికి హాజరైనప్పటి దృశ్యం.

సౌకర్యాయానం పునరుద్ధరణపై చర్చలు పలించగలవని పాక్ ప్రతినిధివర్గం ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 11 పి.టి.ఐ.)

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య నౌకాయానం పునరుద్ధరించడానికై చర్చలు జరపడానికిగాను పాకిస్తాన్ ప్రతినిధివర్గం నేడిక్కడకు వచ్చింది

ప్రతినిధివర్గం నాయకులు శ్రీ టి. కె. ద్వాయే విలేకరులతో మాట్లాడుతూ రాయగురోజులలో చర్చలు పూర్తి చేయాలని అనుకొంటున్నామని. చర్చలవిజయానికి అడ్డంకులేవీ ఉన్నట్టు తనకు తోచదని ఆయన అన్నారు.

దట్టంగా మంచుపట్టడంవల్ల ఈ ప్రతినిధి వర్గం నిన్నఢిల్లీలోదిగలేకపోయినద

రంగస్థల వృత్తి కళాకారుల సమాఖ్య నూతన కార్యవర్గం

హైదరాబాద్ జనవరి 11

ఆంధ్రప్రదేశ్ రంగస్థల వృత్తి కళాకారుల సమాఖ్య కార్యవర్గానికి యీ క్రింది వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు శ్రీ సి. నాగభూషణం. గౌరవాధ్యక్షుడు శ్రీ కె. ప్రభాకరరెడ్డి (మాజీమంత్రి) ఉపాధ్యక్షుడు శ్రీ కె. రంగరావయ్య, కార్యదర్శి శ్రీ ఉప్పల వెంకటరావు కోశాధికారి శ్రీ ఎస్.ఎ బాబూరావు

కార్యవర్గ సభ్యులు శ్రీమతి ఎస్. ఏ పూర్ణిమ, శ్రీయుతులు కుదురేడు నాగేశ్వరరావు విడియాల చంద్రశేఖరరావు ఎ జి రామచందర్‌రావు. ఆర్. నారాయణరావు. ఆర్. నరేందర్ రావు, ఎమ్. మునిరామారావు ఎస్. ఎ. శ్యామసుందర్. చింతాసుబ్బారావు ఎస్. వి. మనోహర్.

ఈ వారం గ్రహబలం

(8వ పేజీ తరువాయి)

వచ్చినా తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు.

కన్య

(ఉత్తర, 2,3,4 హస్త, చిత్త 1,2 సెప్టెంబర్ 15 అక్టోబర్ 14 మధ్య పుటిన వారికి)

శుక్రనిజారంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు మాత్రం తప్పక విజయవంతం కాగల వీలున్నది మిగతాదినాలు మీకంతగా అనుకూలించకపోవచ్చు ప్రస్తుతంలో మీరు ఎవ్వరి సహాయంపైన ఆధారపడి యుండడం మంచిదికాదు మీరు తప్పక సహాయపడతారని మీరు ఆశించిన వ్యక్తులు సకాలంలో మీకు అందుబాటులో లేకుండా పోవచ్చు. ఆర్థికపరిస్థితి ఈ వారంలో అంతగా సంతృప్తి నీయజాలదు ఖర్చులు చాలా హెచ్చుగా ఉంటాయి కాని అవసరమైన డబ్బు కొంత శ్రమ అనంతరం గాని చేతికి అందదు మీ ఆరోగ్యం మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

తుల

(చిత్త, 3,4, స్వాతి, విశాఖ, 1,2,3 అక్టోబర్ 15నవంబర్ 14మధ్యపుట్టినవారికి)

ఈ వారం హాయిగానే గడచిపోతుందని చెప్పవచ్చు డబ్బుకేమీ కొరతఉండదు. ఎక్కడికి విశ్రాంతి మిమ్మల్ని ఆదరించి గౌరవించేవారే కానవస్తారు. సాహిత్య కళారంగాలలో మీ అభిరుచికి పరిగణన లభిస్తుంది సభలలో, సమావేశాలలో పాల్గొంటారు కొత్త వారితో పరిచయం నూతన ఆదాయ మార్గాలకు దారి తూపిస్తుంది. ఉద్యోగాలలో వున్నవారు తమ మాటల నేర్పరితనంతో పై అధికారుల మెప్పును పొందగలుతారు. వృత్తులు, వ్యాపారాలు త్వరిత గతిన అభివృద్ధి సాధిస్తాయి ప్రయాణాలు తొందిగా క్రమ కలిగించినా ప్రయోజన కరంగా వుంటాయి. రాజకీయ నాయకులకు అధికార యుతమైన పదవి లభించే వీలున్నది

వృశ్చికం

(విశాఖ. 4 అనూరాధ, జ్యేష్ఠ నవంబర్ 15డిసెంబర్ 14మధ్యపుట్టినవారికి)

సోమ మంగళ వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం కాగల్గుతాయనే చెప్పవచ్చు వున్నతస్థాయిగల వ్యక్తుల సహాయ సహకారాలు మీకు లభిస్తూనే వున్నా మీ విజయానికి మీ స్వయంకృషికూడా తప్పనిసరి అవుతుంది వుద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలకు ఏలో ఆటంకాలు ఎర్పడుతూనేవుంటాయి మీ వృత్తి వ్యాపారాలలో ఏలో సమస్యలు ఎదురౌతున్నా త్వరలోనే వాటికి పరిష్కారం మార్గాలు కూడా తప్పక కానవస్తాయి ఆర్థిక పరిస్థితి హామాన్యమైన తృప్తిహితమే అందజేయగల్గుతుంది ఖర్చులు హెచ్చుగావుంటాయి

ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1, డిసెంబరు 15 జనవరి 13 మధ్య పుటిన వారికి)

అన్నిటా మీకు శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది అందువల పిలో నిరాశా నిస్పృహలకు తావు లేకుండా పోతుంది ఏ విషయంలోనూ పెద్ద ఆశలు పెటుకుని ప్రయోజనం ఉండదు. లభించిన దానితో సంతృప్తిపడడం మీకు అన్ని విధాలా ప్రయోజనకారి కాగలుతుంది. ఈ వారమంతా ఏదో రీతిగా మీ చేతికి డబ్బు అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరు ఎంత ప్రయత్నించినా ఆశించినంత మొత్తాన్ని నిలువ చేసుకొనే వీలుండదు. కోర్టు వ్యవహారాలలో జాగ్రత్త అవసరం మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలో కూడా మీరు తగు శ్రద్ధ వహించవలసి యుంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2 జనవరి 14-ఫిబ్రవరి 14 మధ్య పుట్టిన వారికి)

ఈ వారమంతా మీకు మనశ్శాంతిని, పుష్కలాన్ని అందజేసాయనే చెప్పవచ్చు. కొన్ని విషయాలు తాత్కాలికంగా మీకు కొంత బాధ కలిగించినప్పటికీ మరికొన్ని విషయాలు అంతకన్న హెచ్చుఅనందాన్ని సంతృప్తిని కలుగజేస్తాయి. సాహిత్య కళారంగాల పట్ల మీకు ఆసక్తిహెచ్చుతుంది మీ తోటివారి మెప్పులను పొందగల్గుతారు. ప్రయాణాలు కొంత శ్రమ కలిగించినా ప్రయోజనాన్ని తృప్తి ని కలిగిస్తాయి ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు తృప్తినీయగలదిగానే వుంటుంది. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే వుంటుంది. ఖర్చులు హెచ్చుగా వున్నా మీరీ వారాంతానికి ఏ కొంత మొత్తాన్నయినా నిలువచేసుకొనగల్గుతారనే చెప్పవచ్చు శుక్ర శని వారాలలో మీకే వైనా శుభ వార్తలందవచ్చు.

కుంభం

(ధనిష్ఠ 3,4,శతభిషం,పూర్వాభాద్ర1,2,3 ఫిబ్రవరి 15 మార్చి 14 మధ్య పుటినవారికి)

ఈ వారంలో మీరు తలపెటుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం కాగల్గుతాయనే చెప్పవచ్చు వున్నతస్థాయిగల వ్యక్తుల సహాయ సహకారాలు మీకు లభిస్తూనే వున్నా మీ విజయానికి మీ స్వయంకృషికూడా తప్పనిసరి అవుతుంది వుద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలకు ఏలో ఆటంకాలు ఎర్పడుతూనేవుంటాయి మీ వృత్తి వ్యాపారాలలో ఏలో సమస్యలు ఎదురౌతున్నా త్వరలోనే వాటికి పరిష్కారం మార్గాలు కూడా తప్పక కానవస్తాయి ఆర్థిక పరిస్థితి హామాన్యమైన తృప్తిహితమే అందజేయగల్గుతుంది ఖర్చులు హెచ్చుగావుంటాయి

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి మార్చి15 ఏప్రిల్ 14 మధ్య పుట్టినవారికి)

సోమ మంగళ వారాలలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. ఖర్చులు కూడా అంతగా హెచ్చుగా లేక పోవడంవల్ల మీ నిలువలు వృద్ధిచెందుతాయి మీ కుటుంబమందలి వ్యక్తులకై నిలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు నెరవేరుతాయి ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు అనుకూల ఫలితాలనిస్తాయి. ఇంత కాలమూ నిరుద్యోగులుగా ఉన్నవారు తమకు వచ్చిన ఉద్యోగాన్నో వృత్తినో చేపట్టే వీలున్నది. ప్రయాణాలు లాభదాయకమే అవుతాయి రాజకీయ నాయకులు అధికార యుతమైన పదవులలో నియోగింపబడే వీలున్నది.

నగరంలో బట్టల దుకాణాలకు నేడు సెలవు ఉండదని ప్రకటన

హైదరాబాద్, జనవరి 11

సంక్రాంతి పండుగకు ప్రజలు బట్టలు కొనుక్కోడానికి వీలుగా జంటనగరాలలోని అన్ని బట్టల దుకాణాలను రేపు ఆదివారం రోజు కూడా తెరచి ఉంచుతారు.

నగర బట్టల దుకాణాదారుల సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ ఒక ప్రకటనలో ఈ విషయం తెలియజేసూ, లేబర్ కమిషనర్ ఇందుకు అనుమతించినట్లు పేర్కొన్నారు.

అరెస్టు చేసిన విద్యార్థిని వెంటనే కోర్టులో హాజరు పరచాలని అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11

వరంగల్‌లోని రీజియనల్ ఇంజనీరింగ్ కాలేజీలోని సెకండ్ విద్యార్థి శ్రీ జోసెఫ్‌ను ఈ నెల 4 వ తేదీన అరెస్టు చేయడాన్ని రాష్ట్ర పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీపత్రిపాటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో ఖండించారు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం అరెస్టు చేసిన వ్యక్తిని కోర్టులో హాజరు పరచవలసి యుండగా పోలీసులు ఇంత వరకు కోర్టులో హాజరు పరచ లేదనీ శ్రీ జోసెఫును పోలీసులు ఎక్కడ ఉంచినదీ తెలియ రాలేదనీ ఈ చర్య చట్ట విరుద్ధం కిందకు ఈ చర్యకు కారకులైన వారిపై ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలనీ పోలీసులు నిర్బంధించిన శ్రీ జోసెఫును సమీపంలోని కోర్టులో హాజరు పరచాలనీ శ్రీ పత్రిపాటి వెంకటేశ్వర్లు తన ప్రకటనలో కోరారు.

కన్నడ మైత్రీ సంఘం ఆధ్వర్యాన వచ్చేనెల సంగీత పోటీలు

సికిందరాబాదు, జనవరి 11

ఒన్నది మైత్రీ సంఘం ఆధ్వర్యాన ఫిబ్రవరిలో పురందరదాసు జయంత్యుత్సవం జరుగుతుంది.

ఈ సందర్భంగా సంగీత పోటీలను నిర్వహిస్తున్నారు.

ఈ పోటీలు మూడువిభాగాలుగా వుంటాయి అవి సబ్ జూనియర్స్, జూనియర్స్ సీనియర్స్.

12 సంవత్సరాల వయస్సుగల వారు సబ్ జూనియర్స్ క్రిందికి వస్తారు.

12 నుండి 18 సంవత్సరాల వయస్సుగలవారు జూనియర్స్ క్రిందికివస్తారు. 18 సంవత్సరాలకు పైబడిన వయస్సుగల వారు సీనియర్స్ క్రిందకు వస్తారు.

వృత్తికళాకారులు ఈపోటీలలో పాల్గొనరాదు.

పాటలో పాలొన దలచిన వారు యీ నెలాఖరులోగా సికిం దాబాదులోని కన్నడ మైత్రీ సంగానికి దరఖాస్తులు పెట్టుకోవలసి వుంటుంది.

కండక్టర్ ఉద్యోగానికి పోస్టు గ్రాడ్యుయేట్లు

తాడెపల్లిగూడెం, జనవరి 11

పశ్చిమగోదావరి ఆర్.టి.సి డివిజన్ 80 కండక్టరు ఉద్యోగాల ఇంటర్వ్యూకు 826 మంది అభ్యర్థులు హాజరైనారు. వారిలో చాలవరకు గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు వున్నారు. ఎస్.ఎస్.ఎల్.సి లో పాసు బి.ఏ. లో పాసు. ఎం.ఏ లో పాసువచ్చిన ఒక అభ్యర్థికూడా ఇంటర్వ్యూకు వచ్చారు.

ఆదిలాబాద్ జిల్లాలో పింగాణీ పరిశ్రమల స్థాపనకు సన్నాహాలు

ఆదిలాబాద్, జనవరి 11

ఆదిలాబాద్ జిల్లాలో పింగాణీ పరిశ్రమల స్థాపనకు సన్నాహాలు జరుగుతున్నాయి.

మంచిర్యాల, ఆసిఫాబాద్‌ల మధ్య అనువైన ప్రదేశంలో ఈ పరిశ్రమలను ఏర్పాటుచేయాలనుకొంటున్నారు.

జిల్లా పరిశ్రమలశాఖ అధికారులు ఇటీవల ఈ పింగాణీ పరిశ్రమల స్థాపనకై శ్రద్ధచూపుతున్న కొందరు యువకులను మంచిర్యాలలో సమావేశపరిచి, ఈ విషయమై వారితో చర్చలు జరపారు.

రాష్ట్ర పరిశ్రమలశాఖ సలహాదారుడు శ్రీ బి. హెచ్. వి. కె. రాజుకూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. శ్రీ రాజు పింగాణీ పరిశ్రమలను స్థాపించాలనుకొంటున్న వారితో చర్చలు జరిపారు

ఆసిఫాబాద్ తాలూకాలో పింగాణీ పాత్రల తయారీకి పనికివచ్చే మట్టి లభ్యమయ్యే అవకాశం ఉన్నందున, ఈ ప్రాంతంలోనే ఈ పరిశ్రమలను స్థాపించాలని అభిప్రాయపడారు

ఆసిఫాబాద్ తాలూకా ప్రాంతంలోని మట్టిని పరీక్షా కేంద్రాలకు పంపించారు దీనిపై నివేదిక అందిన వెంటనే ఈ పరిశ్రమల స్థాపనకు అనుమతి నిస్తారు.

పూడూరు నేతాజీయువజన సంఘ వార్షికోత్సవం

కరీంనగర్, జనవరి 11

జగిత్యాల తాలూకాలోని పూడూరు గ్రామం నేతాజీ యువజన సంఘ వార్షికోత్సవం ఇటీవల జరిగింది

శ్రీయుతులు పి రాంరెడ్డి, దేవయ్య, గోపాల్‌రావు వి. నర్సింహారెడ్డి, గోపాలకిషన్ ప్రభృతులు సభలో ప్రసంగించారు

ప్రధాని 'నిరంకుశం'గా వ్యవహరిస్తున్నారనే జె.పి. వ్యాఖ్యపై విమర్శ

న్యూఢిల్లీ జనవరి 11 (పి టి ఐ.)

ప్రధాని ఇందిరా గాంధీ "నిరంకుశం"గా వ్యవహరిస్తున్నారనే జయప్రకాశ్ వ్యాఖ్యపట్ల 26 మంది కాంగ్రెస్‌పార్లమెంటు సభ్యులు ఆక్షేపణ తెలిపారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ "ప్రజాస్వామ్యం" నడుపుతున్నట్టు చెప్పుకున్నారని. "ఎన్నికలలో నిలబడి ఎన్నడూ ప్రజలకు పాతినిధ్యం వహించని వ్యక్తికి లోచిన అభిప్రాయాలే ప్రజాస్వామ్య"మవుతాయా అని వారు ఒక ప్రకటనలో ప్రశ్నించారు.

ఎన్నికలలో గెలవడం ద్వారా ప్రజల నుండి అధికారం పొందని పార్టీలూ, నాయకులూ ప్రజల ఆకాంక్షలను ఉపయోగించుకొని ఉద్యమాలను లేవదీసి ప్రజాస్వామ్యానికి భంగకరమనీ,' దీనికి దక్షిణ అమెరికా ఉదాహరణ అని వారు అన్నారు

'నిరంకుశంగా' వ్యవహరించేది ప్రజలు ఎన్నుకున్న ప్రధానియా లేక 'ప్రజలకు పాతినిధ్యం వహించని వ్యక్తియా' అని వారు ప్రశ్నించారు. దానికి సమాధానం చెప్పవలసింది ప్రజలేనని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీయుతులు సర్‌పాల్ కపూర్, హెచ్. కె. ఎల్. భగత్, హెచ్. డి. మాలీయ, కె పి. పున్నికృష్ణన్. బాయలార్ రవి, శశి భూషణ్, సుభద్రా జోషి ప్రభృతులు దానిపై సంతకాలు చేసారు

నిజామాబాద్‌లో 'సమరసమితి' స్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 11

నిజామాబాద్‌లోని కొందరు ఉత్సాహవంతులైన యువకులు ఇటీవల బొమ్మల్ వీధి గజానన పాఠశాలలో శ్రీ ఏ భారతవీర్ అధ్యక్షతన సమావేశమై "సమర సమితి" పేరిట ఒక కొత్త సంస్థను స్థాపించుకున్నారు.

కార్యవర్గానికి ఈ కింది వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు శ్రీ ఏ భారతవీర్, ఉపాధ్యక్షుడు శ్రీ సి. విజయకుమార్. కార్యదర్శి. శ్రీ సలంద, సహాయ కార్యదర్శి శ్రీ కె.వి. సత్యనారాయణరావు, నిర్వాహక కార్యదర్శి: శ్రీ సాయి శ్రీ కోశాధికారి: శ్రీ సురేందర్, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు సుగుణాకరరావు, ఎస్ లక్ష్మణ్ రావు, రమాకాంత్, చంద్రకాంత్, పి శంకర్, ఎర్రన్న, బొచ్చిలి నర్సయ్య. కె. మల్లేశ్ బి మల్లేశ్, ఎస్ విజయకుమార్, టి. చంద్రశేఖర్, శ్రీ జైసరామదాసు.

ఏప్రిల్ 18నుండిభూదాన రజతోత్సవాలు

వినోబాభావేతో జరిపినసమావేశంలో ప్రధాని ఇందిర వెల్లడి

న్యూఢిల్లీ, (వార్తా) జనవరి 11 పి.టి.ఐ.)

భూమిలేనివారికి భూదానంలో వసూలు చేయాలన్న వినోబాభావే సూచనను అమలు పరచవలసినదిగా ముఖ్యమంత్రులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న సూచనాప్రాయంగా కోరారు. అదార్శ వినోబాభావేకు ఎలాయ చేశారు.

నేటి మధ్యాహ్నం భూదాన నాయకుని కలుసుకొని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ సమాచారాన్ని తెలిపారు. అప్పుడు ఆమె భూస్వాములపై కొన్ని పరిమితులు చేయాలనే సూచనతో ప్రతి ఒక్కరూ అంగీకరిస్తారని కాస్త దాని ని అమలు జరుపడంలో ఉత్సాహం చూపడం లేదని అన్నారు

రాజస్థాన్‌లో భూ పరిమధ్య నిషేధాన్ని ప్రవేశపెట్టడానికి తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని అయన భూదాన నాయకునికి తెలిపారు

ఈ సంవత్సరం ఏప్రిల్ 18 నుండి 1976 ఏప్రిల్ 17వరకు దేశమంతటా భూదాన ఉత్సవ రజతోత్సవాలు జరుపుతారని ఈ కాలంలో ప్రచారీదేయకుండా మిగిలిఉన్న భూదాన భూములను పటిష్టం ఎర్పాటు మిగులు భూములను భూములులేని రైతులకు పంచుతారని ప్రధాని తెలిపారు

భూదాన రజతోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని, సహకరించాలని ముఖ్యమంత్రులందరిని తాము కోరామని ప్రధాని ఇందిరాగాంధీ తెలిపారు.

గత వెల 25వ తేదీ నుండి సంవత్సరకాలం పొన్నాన్ని పాటిస్తున్న భూదాన నాయకునికి ప్రధాని ఈ సమాచారాన్నంతా బాసి తెలిపారు

నాగపూర్‌కు గాని వార్ధాకు గాని తాము వచ్చినప్పుడల్లా ఆదార్శ వినోబాభావేను కలుసుకొనేటట్టు పద్ధతిగా పెట్టుకున్నామని శ్రీమన్ నారాయణ్‌కు కుమారి నిర్మలా దేశ్‌పాండేకు ప్రధాని తెలిపారు.

ఆదార్శ భావేతో చర్చించవలసిన ప్రధానాంశాలు ఏమీ లేకపోయినప్పటికీ ఆయన ఆశీర్వాదాలను ప్రోత్సాహాన్ని పొందడానికై తాము ఇక్కడికి వచ్చామని ప్రధాని అన్నారు ప్రధాని ఆదార్శ వినోబాభావేను కలుసుకున్నప్పుడు శ్రీమన్ నారాయణ్ కుమారి దేశ్‌పాండే ఉన్నారు

కనీస వేతనాల అమలుకై వ్యవసాయ కూలీల ఉద్యమం

నిజామాబాద్ జిల్లాలో పలుచోట్ల ఘర్షణలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, జనవరి 11

కామారెడ్డి తాలూకాలోని పెద్దు గ్రామాలలో భూస్వాముల, వ్యవసాయ కూలీల మధ్య ఘర్షణలు పారంభమై రానురాను తీవ్ర రూపందాల్చుతున్నవి. రాష్ట్ర ప్రభుత్వం గజెట్‌లో ప్రచురించిన ప్రకారం వ్యవసాయ కూలీకు సంవత్సరానికి వెయ్యి రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ, వ్యవసాయ కూలీ సంఘం ఉద్యమాన్ని ప్రారంభించింది. దీనికి సమ్మెలతో కూడా భూస్వాములుతమవద్దనున్న వ్యవసాయకూలీలను లెదరించి,బలవంతంగా పనులు చేయించు కుంటున్నారు. చుట్టు ప్రక్కల గ్రామాలలో వున్న ఖండసారి ఫ్యాక్టరీలలో రోజువారి కూలీ ఎక్కువగా వున్నందున, గ్రామాలలోని వ్యవసాయ కార్మికులు ఫ్యాక్టరీలకు వెళ్లగా. భూస్వాములు ఈ కూలీలను హింసించి, గ్రామాలకు తెచ్చి బలవంతంగా తమ పొలాలలో పనులు చేయించుకుంటున్నారు

కామారెడ్డి తాలూకాలోని బిల్వంపల్లి, దర్మారావుపేట బొంపల్లి గ్రామాలలో వ్యవసాయ కార్మికులు ఈ నిర్బంధకాండను నిరసిస్తూ సమ్మె చేసారు

దర్మారావు పేటలో భూస్వాములు వ్యవసాయ కార్మికుల సమావేశము జరుగుతున్న పురు వెళ్లి, వారిపై దాడిజేసి కొట్టారని ముగ్గురు బాగా దెబ్బలు తగిలి గాయపడగా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారనీ ఆ గ్రామంలో యింకను రజస్వ్వ పోలీసు కాపాలా ఏర్పాటు చేసారనీ తల్వార్లతోకూడా యిటీవల వ్యవసాయి కూలి లింగయ్య హత్య జరిగిందనీ,జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ అంజయ్య తమ పకటనలో పేర్కొన్నారు. స్థానిక పోలీసులుభూస్వాములనే బలపరుస్తున్నారని శ్రీ అంజయ్య ఆరోపించారు.

14నుండిగోదావరిఖనిలో సాంస్కృతికోత్సవాలు

కరీంనగర్ జనవరి 11

గోదావరిఖనిలో ఈ నెల 14వ తేదీ నుండి 18వతేదీవరకు ఆనంద సంక్రాంతి సాంస్కృతికోత్సవాలు జరుగుతాయి.

14వ తేదీన ఈ ఉత్సవాలకు సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ శ్రీ ఎమ్. ఆర్. సాధి పారంభోత్సవం చేసారు.

ఎరువుల కార్పొరేషన్ జనరల్ మేనేజరు శ్రీ పి. ఎల్. శుక్లేశు సభకు అధ్యక్షత వహిస్తారు.

సిద్దిపేటలో గోష్ఠి 24, 25 న వాయిదా

హైదరాబాద్, జనవరి 11 (పి.టి.ఐ.)

సిద్దిపేటలోని ప్రభుత్వకళాశాలలో ఈ నెల 18, 19 తేదీలలో విశ్వవిద్యాలయ సవరణ చట్టంపై జరుగవలసిన రాష్ట్ర స్థాయి గోష్ఠి 24 25 తేదీలకు వాయిదా పడినది ఈ గోష్ఠిని తెలంగాణాలోని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం ఏర్పాటు చేస్తున్నది ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం. వి కృష్ణారావు గోష్ఠిని ప్రసంగాన్ని చేస్తారు

కోళ్లపరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్

వ్యవసాయవిశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ సూచన

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, జనవరి 11

కోళ్ల పరిశ్రమకు ప్రత్యేకంగా ఒక అభివృద్ధి కార్పొరేషన్‌ను నియమించాలని విశ్వవిద్యాలయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ సి కృష్ణారావు నేడు కోరారు

పౌల్ట్రీ పరిశ్రమ. కోళ్ల పెంపకం పరిశ్రమ మామూలు అభివృద్ధి దశను దాటి వ్యాపార స్థాయికి కొనుక్కున్నాయని, పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతున్నాయని, పెద్ద మొత్తంలో వ్యాపారంకోసం ఈ పరిశ్రమను చేపడుతున్నారనీ పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి కార్పొరేషన్‌ను నెలకొల్పినట్లయితే అభివృద్ధి కార్పొరేషన్ ఒక కార్పొరేషన్‌ను నియమించవలసిన అవసరం వచ్చిందని డాక్టర్ కృష్ణారావు నేడు ఇక్కడ ఇంజనీర్డ్ ఇన్స్టిట్యూట్‌లో జరిగిన సభలో అన్నారు

గుంటూరులో క్యాన్సర్ పరీక్షా కేంద్రానికి ప్రారంభోత్సవం

గుంటూరు జనవరి 11 (పి టి. ఐ.)

ఇక్కడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో క్యాన్సర్ వ్యాధి అభివృద్ధిని పరీక్షా కేంద్రానికి అల్లూరి సీతారామరాజు శ్రీ కె. కృష్ణయ్య నిన్న ప్రారంభోత్సవం చేశారు.

కోస్తా జిల్లాలలో ఈ తరహా పరీక్షా కేంద్రాన్ని స్థాపించడం ఇదే మొదటి సారి

ఈ పరీక్షా కేంద్రాన్ని ప్రజలకు ఎక్కువ ఉపయోగపడేలా చేయడానికి స్వచ్ఛంద సంస్థలు విరాళాలు రూపేణా సహకరించాలని శ్రీ కృష్ణయ్య కోరారు.

నిరుద్యోగులైన డాక్టరు సహకార ఆస్పత్రులను స్థాపించుకొనే పద్ధతిలో ప్రభుత్వం సాధ్యమైనంత మేరకు సహకరించగలదని కూడా ఆయన అన్నారు.

ఇండియన్ క్యాన్సర్ సొసైటి గుంటూరు శాఖ గౌరవ కార్యదర్శి ప్రొఫెసర్ వి. కామేశ్వరరావు తొలుత స్వాగతం చెప్పారు

క్యాన్సర్ సొసైటికి జిల్లా సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయలు మంజూరు చేసినందుకు ఆయన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీ ఎన్. వీరభద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు క్యాన్సర్ వ్యాధిని గురించి తెలియ జెప్పాలని అన్నారు

శ్రీ పి. వి.జి. రాజు ఇండియన్‌క్యాన్సర్ సొసైటిని గురించి వివరించి చెప్పారు.

మోటుబావి ప్రమాదంలో ముగ

సంపదించండి 150 సంవత్సరాలు

డాక్టర్ మాలిక్ ఆర్ ఎమ్ పి

బలము, శక్తి అన్ని విధములైన బలహీనతలను నమ్మకంగాను ప్రత్యేకంగాను సయం చేయగల నిపుణులు. వైద్య వృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి

సంప్రదించవేళలు: ఉదయం 9-00 నుండి 1-00 గంట సాయంత్రం 5-00 నుండి 8-00 గంటలు.

మోడరన్ డిస్పెన్సరీ ఫోన్: 61401

మొదటి అంతస్తు వెంకటేశ్ టాకీస్ పక్కన, నారాయణగూడ హైదరాబాదు-29.

టెండర్ నోటీస్

ఈ క్రింద రూపలిచిన వస్తువులను సరఫరా చేయుట గురించి తయారు చేయు వారి నుండి గాని, లేక వారిచే అధికారము పొందిన డీలర్ల నుండిగాని, మూయబడిన టెండరు కోరబడుచున్నవి

1. డెకోలమ్ షీటు	స్క్వయర్ షీటుయొక్క	ఖరీదు ఒకరకముల మందము
2. థిక్‌షీట్స్ పయినర్	"	"
3. ఇంపెక్షపయిపుడ్ షీటు	"	"
4 ఫేవికాల్ గు	కిలో ధర	"
5. ఫ్లోర్ పాలిష్	టిన్ ధర	"
6 ఎనామిల్ పేంట్	"	మొదటి రకము
7. బ్రష్ మక్కు	కిలో ధర	... ...
8, మెనిమ	"	... ...
9 స్ట్రూలు (నిటల్ పోల్డుమార్లు)	గ్రూసు ధర	రకముల సైజు 8", 2½", 2" 1½" 1", 3/4", ½"
10. ప్లాస్టిక్ కవర్ (పన్నము మరియు డారువి)	కిలో ధర	—

టెండరు ఈ కార్యాలయము నందు ఆఫీసు టైములో తేదీ: 17-1-75 నాడు సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును మరియు అదే టెండరు అదేరోజున సాయంత్రము 5 గంటలకు తెరువబడును అంగీకరింపబడిన టెండర్ పై వసూలైన పంచాయతి సమితి లక్షెట్టిపేటకు అప్పగించు యిచ్చిన పాము రోజులలోగా సరకు సప్లయి చేయవలయును ఈ టెండరానికి ఏ కారణము చూపకుండానే టెండర్సును అంగీకరించు అధికారముగాని, విరాకరించు అధికారముగాని కలదు

మండల వికాసాధికారి
లక్షెట్టిపేట

మున్సిపల్ కౌన్సిలు కార్యాలయము
నెం. సి 2649/74 గద్వాల్

ప్రకటన

గద్వాల్‌లో డాక్టర్ రమణయ్య ఇంటి ముందు నూతనంగా నిర్మింపబడిన తక్కువ ఆదాయ వర్గాల గృహాలను 'లాటరీ-నిష్పక్షపాతం' అనే పద్ధతిపై పూర్తి హక్కులతో అమ్మివేయుటకు గద్వాల్ మున్సిపల్ కౌన్సిలు నిర్ణయించినదని ప్రజలందరికి తెలియ చేయుటకై ఇందుమూలంగా ప్రకటించడమైనది. పతి విడిక్వార్టరులో కాంపౌండ్ విస్తీర్ణంలో తేడా వుండటంవల్ల ప్రతి క్వార్టరు ఖరీదులో దిగువ తెల్పిన విధంగా తేడాలు

1. తక్కువ ఆదాయవర్గం ఇంటి నెం. 1 (డిఆర్టి).....రు. 20 876/-
2. " " (డిఆర్టి).....రు. 20 562/-
3. " " (డిఆర్టి).....రు. 20,480/-
4. " " (డిఆర్టి .....రు 20,420/-

అన కిగల వ్యక్తులు దిగువ తెల్పిన విధానాన్ని అనుసరించాలి

(i) అతను (ఆమె) పేరిట లేదా తన భార్య (భర్త) పేరిట గాని లేదా ఏ విధంగా నైనా ఇంటిని కల్గివుండరాదు.

(ii) సాలుకు ఆదాయం రు 6.000/-లకు మించరాదు

(iii) నిర్ణీత నమూనాలో దరఖాస్తు పారాలను గద్వాల్ మున్సిపల్ కౌన్సిలు కార్యాలయమునుండి 8-1-75 నుండి 24-1-1975 తేదీ వరకు కార్యాలయపు వేళల్లో రు 1/- (ఒక రూపాయి మాత్రమే) చెల్లించి పొందవచ్చును.

IV దరఖాస్తులు దిగువ సంతకం చేసినవారికి 24-1-1975 తేదీ సాయంత్రం 4-00 గంటలలోగా చేరునటు పంపాలి.

V దరఖాస్తులవెంట దిగువ డాక్యుమెంట్లను అతప్పక పంపాలి

(ఎ) దరావతు పైకం రు. 250/-లను సేవింగ్ బ్యాంక్ అఫ్ హైదరాబాదు, గద్వాల్‌లో చలానాగా హెడ్ ఆఫ్ ఎకౌంట్ "487-డిపాజిట్ అకౌంట్ లోకల్ ఫండ్" (బి) మున్సిపల్ ఫండ్-జనరల్ ఫండ్"కు చెల్లించాలి మరియు సదరు ఒరిజినల్ చలానాను దరఖాస్తుతో అతప్పక పంపాలి.

(బి) అతడు (ఆమె) లేదా తన భార్య భర్త ఏ విధంగానైనా కొనుగోలుదారు ఇంటిని కల్గివుండలేదనే మేరకు సర్టిఫికేట్.

(సి) కొనుగోలుదారు సాలుకు ఆదాయం రు. 6,000/-లకు మించి లేదని సర్టిఫికేట్.

దరఖాస్తుదారుకు ఇలు అలాట్ చేయబడని పక్షంలో దరావతు పైకం వాపసు చేయబడును. మరియు ఇలు అలాట్ చేయబడిన పక్షంలో దరావతుపైకం అమ్మకపు ధర చెల్లింపు లెక్కలోనికి తీసుకొనబడును.

(ఎం. నర్సిరెడ్డి, ఎల్.సి ఇ)
ఐ/సి మున్సిపల్ కమిషనర్ మరియు ఎస్ ఓ.

తేదీ: 7-1-1975

గ్రామ్స్: "COMARK" 41746
ఫోను: PMBX 57194
57210

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ జూబ్లీహిల్స్: హైదరాబాదు-500001

టెండరు ప్రకటన

తేదీ: 24-12-1974

దిగువ తెల్పిన పనులకు ట్యూబ్యులార్ బ్రూపెనను యిరీకి, సరఫరా చేయుటకు మరియు స్థాపనకు దిగువ సంతకం చేసిన వారిచే 12-2-1975వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటల్లోగా చేరునట్లుగా సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

	షెడ్ సంఖ్య	సైజు
కరీంనగర్		
1. లెబరేటరీ	1	75'-0" × 30'-0"
2. వర్క్‌షాప్	1	75'-0" × 30'-0"
3. ట్విన్ గోడౌన్ కమ్-ఆయిల్ మిల్	1	100' × 150'-0"
4 కేక్ మరియు డి-ఆయిల్ కేక్ గోడౌన్	2	150'-0" × 60'-0"
ఆదిలాబాద్		
1. జిన్నింగ్ హౌసెస్	2	(100'-0" × 40'-0")

1. టెండరు షెడ్యూళ్ళు ఒకటి రు 100/-లతో వాటుగా టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తులు 31-1-75 తేదీ వరకు స్వీకరింపబడును.
2. టెండరు 12-2-1975వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరయ్యే టెండరర్ల సమక్షంలో తెరువబడును.
3. పేర్కొన్నటి విలువలో 2 1/2% వంతున దరావతు పైకాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, హైదరాబాదు పేరిట ఒక షెడ్యూలు బ్యాంకు నుండి బ్యాంక్ డ్రాఫుగా చెల్లించాలి.
4. షెడ్యూళ్ళు 7-2-1975 నుండి 10-2-1975వ తేదీ వరకు సరఫరా చేయబడును
5. ఈ కార్యాలయంచే సరఫరా చేయబడిన ఫారాలతోగాక ఇతర విధంగా వచ్చే టెండరు పరిశీలింపబడవు
6. దరఖాస్తులు లేదా టెండర్లు పోస్టు ద్వారా అంగీకరింపబడవు (స్వయంగా మాత్రమే)

సం/- ముస్తఫాహుసేన్
జనరల్ మేనేజర్

ఆంధ్ర ప్రాంతంలో గ్రామాధికార్ల ఆందోళన

హైదరాబాద్, జనవరి 11 (పిటిఐ)

తమ కోర్కెల సాధనకై ఈ నెల 7వ తేదీ నుండి పరిమానివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని పునస్కరించుకొని కడప గుంటూరు ప్రకాశం జిల్లాలలోని గ్రామాధికారులు అధిక భాగం తూర్పు గోదావరి జిల్లాలోని కొన్ని తాలూకాలలోని గ్రామాధికారులు తమ అధికారులకు రాజీనామాలు అప్పగించివేశారు.

గ్రామాధికారుల ఆందోళనవల్ల ఆహార ధాన్యాల లెవీ వసూళ్ళకు పనులు రుణాల వసూళ్ళ పనిపై భూసంస్కరణల అమలు కార్యక్రమానికి అంతరాయం ఏర్పడుతున్నది.

నిజామాబాద్‌లో ఎరువుల బ్లాక్ మార్కెట్: యూరియా సంచుల జప్తు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 11

అక్రమ పద్ధతిపై ఎరువులు సరఫరా చేసిన ఇద్దరు వ్యక్తులను విచారించుటకు వచ్చిన వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టర్ శ్రీ వి. సన్యాసిరావు నిజామాబాదు, నల్గొండ జిల్లాలోని ఎరువుల డీలర్ల పర్మిట్లను పరిశోధించగా అందులో 130 బోగస్ పర్మిట్లు పట్టుబడినవి

స్థానిక వ్యవసాయశాఖ డిప్యూటీ డైరక్టర్ కార్యాలయములోని రికార్డులను కూడా తనిఖీ చేశారు స్థానికంగా ఎరువుల వ్యాపారం సరిగా లెక్కలు లేకుండా వున్న 800యూరియా సంచులను జప్తు చేసుకోవడం జరిగింది

తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం హెచ్చింపు

మద్రాస్, జనవరి 11 (పిటిఐ)

తమిళనాడు ప్రభుత్వోద్యోగులకు వచ్చే నెలజీతపు తేదీ నుండి పదిశాతం 20 రూపాయల వరకు కరవుభత్యం పెంచారు ముఖ్యమంత్రి కరుణానిధి ఈ విషయం ప్రకటించారు.

తమిళనాడులో విద్యుచ్ఛక్తి కోత హెచ్చింపు

మద్రాస్, జనవరి 11 (పిటిఐ)

తమిళనాడులో పారిశ్రామిక కార్మిక సంస్థలపై విధించిన విద్యుచ్ఛక్తి కోతను మొన్నటినుండి 60 శాతానికి పెంచినట్లు గజెట్‌లో ప్రకటించారు

అత్యవసర సర్వీసుల విషయంలో కోతను 15 శాతం నుండి 29 శాతానికి పెంచారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రకటన

జి/4 సెప్టెంబరు 12వ తేదీగల జి.ఓ. ఆర్.టి నెం. 1221 హెల్త్‌కు తేదీని నిబంధన నెం. 4 ఎను ప్రకటనూ హైకోర్టువారు కల్పిన తీర్పును దృష్టిలో పరిశీలించనప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము డిసెంబరు 12వ తేదీన జరిగిన పరిశీలన పద్ధతిని రద్దుచేసినది హైకోర్టు తీర్పును పునస్కరించుకొని ప్రభుత్వం, అర్హులైన అందరు అభ్యర్థులను పరీక్షలో పాల్గొనడానికి సమాన అవకాశం కల్పించడానికై ఈ నిర్ణయం గైకొన్నది ఇంతకు పూర్వం జరిగినపరీక్షరద్దయినందున 31-12-74వ తేదీనాటికి అర్హతలున్న అందరు అభ్యర్థులు ఇప్పుడు జరుపనున్న ఎంట్రన్స్ పరీక్షకు హాజరుకావచ్చును.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోగల ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 1974-75 అకడమిక్ సంవత్సరానికి మొదటి సంవత్సరం ఇంటిగ్రేటెడ్/మొదటి సంవత్సరం ఎం.బి.బి.ఎస్ కోర్సులో అడ్మిషన్లకై ఎంట్రన్స్ పరీక్షలో హాజరగుటకు 1974 డిసెంబరు 31వ తేదీనాటికి 16 సంవత్సరాల వయస్సును పూర్తి లేనివారు మరియు 22 సంవత్సరాలలోపు వయస్సు గల అభ్యర్థులు నిర్ణీతఫారంలో దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి

దరఖాస్తు ఫారాన్ని పొందే విధానం:-

ఈ అడ్మిషన్‌లకు సంబంధించిన నిబంధనలతో దరఖాస్తు ఫారాలు 1975 జనవరి 9వ తేదీ నుండి 21-1-1975వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు 13మరియు 14 తేదీలు మినహా ఇతర రోజులలో హైదరాబాదు, విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు మరియు తిరుపతి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్ కార్యాలయములలో అమ్మకానికి లభించును.

ఈ పరీక్షకు హాజరుకావాలని అభిలషించే అభ్యర్థులు దరఖాస్తు ఫారాలను వ్రాతపూర్వకముగ అభ్యర్థనలో రు. 5/-లను చలానాను, రు. 2-50 విలువగల నాలుగు లంటించిన 11.00×25.00 సెం మీ సైజుగల స్వంత చిరునామాగల కవరును పంపి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌నుండి పొందవచ్చును. పైన 5/-లను ప్రభుత్వ ట్రజరీలో లేదా స్టేట్ బ్యాంక్‌లో హెడ్ ఆఫ్ ఎకౌంట్ "058-సైనరేజ్ అండ్ పింటింగ్, సేల్ ఆఫ్ గజెట్ వగైరా"కు చెల్లించాలి

ఇంతకుపూర్వం దరఖాస్తుచేసిన అభ్యర్థులు తిరిగి క్రొత్తగా దరఖాస్తు చేయనవసరంలేదు కాని వారు తమ హాల్ టిక్కెట్ రెన్యూల్ నిమిత్తం మార్కుల మెమోకు రు. 5/-లతో సహా రు. 25/-లను చలానాగా ప్రభుత్వ ట్రజరీ లేదా సేవింగ్స్ బ్యాంక్ అఫ్ హైదరాబాదు లేదా సేవింగ్స్ బ్యాంక్ అఫ్ ఇండియాలో "080- మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా-(ఎ) ట్యూషన్ ఫీ అండర్ ప్రీ మెడికల్ ఎడ్యుకేషన్"కు చెల్లించాలి హాల్ టిక్కెట్లను పోగొట్టుకున్న అభ్యర్థులు తాము ఒరిజనల్‌గా ఎక్కడనుండైతే హాల్ టిక్కెట్లను పొందారో ఆ కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు దూపలేటు హాల్ టిక్కెట్లుకై దరఖాస్తు చేయాలి దీనికై వారు రు. 1/-ఒక రూపాయని అదనంగా చలానాగా పై హెడ్ ఆఫ్ ఎకౌంటుకు చెల్లించి పాస్ పోర్టు సైజుఫొటో మరియు ఒరిజనల్ హాల్ టిక్కెట్ నంబరును పేర్కొంటూ పంపాలి

ఇంతకు పూర్వం సమర్పించిన వయస్సు తక్కువగా నుండుట కారణంగా హాల్ టిక్కెట్టను పొందని అభ్యర్థులు తాము మొదటో హాల్ టిక్కెట్లను పొంద లేదని తల్చుతూ వీలయినంతలో రిజిస్ట్రారు నెంబరును పేర్కొంటూ తమ దరఖాస్తు పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్‌ను పంపుతూ దరఖాస్తు చేయాలి

3 అన్ని విధాల సక్రమంగా పూరింపబడిన దరఖాస్తులను కావలసిన డాక్యుమెంట్లతో వాటుగా సంబంధించిన కాలేజీల ప్రిన్సిపాల్‌కు 25-1-1975 తేదీ సాయంత్రం 4-00గంటలలోగా చేరునటు పంపాలి పైన తెల్పిన ఆఖరు తేదీ మరియు సమయం తదుపరి వచ్చిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

4. హాల్ టిక్కెట్లు 27-1-1975 తదుపరి సంబంధించిన ప్రిన్సిపాల్స్‌చే ఇవ్వబడును.

5 ఎంట్రన్స్ పరీక్ష 23-2-1975 తేదీ ఆదివారంనాడు విశాఖపట్నం, గుంటూరు తిరుపతి కర్నూలు మరియు హైదరాబాద్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో జరుగును

సం/-ఎన్ ఆర్. వి స్వామి
డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్

DIPR—36/CL

నెం. ఎ2/1 8/7/74 తేది 4-1-75

ప్రకటన

(మున్సిపాలిటీ మెదకు)

ఇందు మూలముగా యావన్మందికి తెలియపర్చునది యేమనగా 1965 సవత్సరపు ఆంధ్ర పురపాలిక చట్టము లోని సెక్షన్ 184, 4 81 మరియు 83 ప్రకారము మెదకు మున్సిపల్ కౌన్సిలు వారు తమ తీర్మానము నెం. 71 తేది 9-12-1974లో మెదకు మున్సిపల్ పరిధిలోని కేవలము వ్యవసాయమునకు ఉపయోగించబడు భూములపై పన్ను విధించబడు లాండ్ టాక్స్ పై సంవత్సరమునకు 25% శాతము తేది 1-4-1975 నుండి అమలుపరచు వసూలు చేయుటకు తీర్మానించియున్నారు పదరు నిరయమునకు సంబంధించిన ప్రజలు మరియు సంబంధిత ఉద్యోగుల ఈ ప్రకటన తేది నుండి 30 రోజుల లోపల శ్రీ మున్సిపల్ కమిషనర్ స్పెషల్ ఆఫీసరు మెదకు గారు విచారణ నిమిత్తము దాఖలు చేసుకొనవచ్చును

డి మదన్‌గోపాల్
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్ మున్సిపాలిటీ మెదకు

శుభవార్త!

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటి వారు సన్నగను బలహీనులు బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము రక్తపుపోటు కుష్ఠు, బొల్లి క్యాన్సరు. సంతానము లేని వారు కూడా శ్రీ యోగిగారి కాయకల్పచికిత్సవల్ల సంపూర్ణ ఫలము బడయగలరు. ఈ చికిత్స వలన దేహములోని వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యౌవనముకలుగును.

వివరములు తెలుపువారు పోస్టు ఖర్చులకు రు. 2-00 M.O. పంపవలెను.

శ్రీ యోగాశ్రమము
పెద్దవాల్తేరు పోస్టు
విశాఖపట్టణము

లాసా
స్పెషల్ టీ
లాసా
చాకొలేట్ టీ

ఒకసారి పయత్నించి రుచి చూడండి

మళ్ళీ మళ్ళీ పెట్టండి

నీలగిరి టీ ఎంపోరియం
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్

గొప్ప క్లియరెన్స్ అమ్మకం!

ఎన్నుకొనేరకాలపై 10నుండి 25% వరకు

* చీరెలు * సూటింగులు * షర్టింగులు
* ప్రింట్లు * డ్రెస్ మెటీరియల్స్

ఎచ్చేయండి:

త్రివేణి

(స్వాన్ మరియు కోర్లామిల్స్ ప్రత్యేకింపబడిన పోరూమ్)

విజయ్ టెక్స్‌టైల్ ఏజన్సీస్

షాప్ నెం: 7, ఎం. సి. హెచ్. బిల్డింగ్,
కోఠి బస్‌స్టాండ్, హైదరాబాద్.

(B.A.P.)



(పేగుమన్నుచేట కార్యసిద్ధి
కార్యసిద్ధికి కావలసింది వేగం
వేగం ప్రాయంకి, పొట్టలో పేరుకుని
పేగులంటూ పేరి తిరుగకండి
మూడు టపాల అందుకోండి.

తంతి తపాలా శాఖ

GEVD 74/288 Tel.

"కండరాల నొప్పులు క్రికెట్ ఆటగాళ్ళకు వృత్తిలో వచ్చే ఇబ్బంది,"

అంటారు క్లయివ్ లాయిడ్.

"నేను అయొడెక్స్ వాడి నా శరీరాన్ని బహ్మాండమైన స్థితిలో, చురుకుగా ఉంచుకుంటాను,"



బాధ నివారణ కోసం
అయొడెక్స్ రుద్దటం అవసరం

అయొడెక్స్-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది

లింటాస్-IODEX-6-1975

కేంద్ర రాష్ట్ర మంత్రులకు మా ఆహ్వానము

కాయకల్ప చికిత్సపేర మేము ఒక చికిత్సావిధానము రూపొందించినాము. హృదయము ఊపిరితిత్తులు, పైత్యకోశము మొదలగు అంతరావయవములు కన్నాలు పడకుండా వుంటే యీ వైద్యము పొందవచ్చును 8 లేక 4 మాసములలో యీ చికిత్సవల్ల దేహములో వున్న అన్నివ్యాధులు తొలగిపోవుటయేగాక సగము వయస్సు కలిసి వచ్చును అనగా 60 సంవత్సరములవారు ఈ చికిత్సపొందిన 30 సంవత్సరముల ప్రాయములో వారికి వున్న యౌవనము కలుగును మీరందరుగాని లేక మీలో కొందరు గాని యీ వైద్యముపొంది ఇందలి సత్యమును దేశమునకు తెలియ జెప్పమని కోరుచున్నాము

ఇట్లు విజ్ఞానంద, కారదర్శి
శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పి ఒ విశాఖపట్టణము-3

స్వస్తిక్ మాన్యుఫాక్చరర్స్ లిమిటెడ్

రిజిస్టరు కార్యాలయము
128 మహాత్మాగాంధీరోడ్,
సికింద్రాబాదు-ఆం.ప్ర.

కంపెనీ సభ్యులకు,

1975 జనవరి 2వ తేదీన జరిగిన వాటాదార్ల అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదింపబడిన తీర్మానంలోని షరతులు మరియు నిబంధనలపై 1975 జనవరి 2వ తేదీ నుండి 5 సంవత్సరాల గడువుకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ ఆర్. సూర్యనారాయణరావును నియమించుటకు కేంద్ర ప్రభుత్వ అంగీకారము న్న కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 269 మరియు సంబంధించిన ఇతర పొదిఅన్న ప్రకారం దరఖాస్తు పంపబడుచున్నదని పై పేరుగల కంపెనీ సభ్యులందరికి తెలియజేయుటకై కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 640-బి ప్రకారం ఇందుమూలంగా ప్రకటించడమైనది

బోర్డు వారి ఉత్తర్వు ప్రకారం
స్వస్తిక్ మాన్యుఫాక్చరర్స్ లిమిటెడ్
టి సంపత్
సెక్రటరీ

సికింద్రాబాదు-ఆం ప్ర
తేది 9-1-1975

(ఆర్-6601)

నగరంలో కొత్తశాఖల ఏర్పాటుకు గ్రంథాలయ సంస్థ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 11

నగరంలోని పలు ప్రాంతాలలో గ్రంథాలయ శాఖలను ఏర్పాటు చేయాలని నగర గ్రంథాలయ సంస్థ సంకల్పించింది

ఈ శాఖలను ఏర్పాటు చేయడానికై ఎంపిక చేసిన ప్రాంతాలు ఇవి: రసూల్ బజార్, ఇస్లామియా బజార్ మూసాబౌలీ మహాదీపట్నం, పంజగుట్ట శ్రీనగర్ కాలనీ, బాలాంపేట పకాశ్‌నగర్, నెహ్రూనగర్, సీతాఫల్ మండి, దారుసలాం మురాద్‌నగర్, శేషగిరి, ఆనందనగర్, అంబర్‌పేట ఆసిఫ్ నగరు, పెద్దబురు.

ఈ గ్రంథాలయాల స్థాపనకు స్థలి సౌకర్యంకల్పించడానికై ఎవరైనా ముందుకు వస్తే ఆ ప్రాంతాలలో వీని ఏర్పాటును త్వరితగతిన పూర్తిచేస్తారు

స్థలాలను విరాళంగా ఇచ్చినా, వాటి కోసం నగర గ్రంథాలయ సంస్థ స్వంత భవనాలను నిర్మిస్తుంది

అందుకు భవన సౌకర్యం కల్పించదలచిన వారు కూడా గ్రంథాలయ సంస్థను సంప్రదించవచ్చు

దీనికోసం ఈనెల 21వ తేదీలోగా దరఖాస్తులు పెట్టుకోవలసి ఉంటుంది

నగరంలో పబ్లిక్ వర్క్స్ శాఖ సిబ్బంది ధర్నా

(ఆంధ్రభూమి పత్రికారి)

హైదరాబాద్, జనవరి 11

వేతనాలను పెంచాలని, వేతనాల స్కేళ్ళలో వ్యత్యాసాలను తొలగించాలని కోరుతూ పబ్లిక్ వర్క్స్ శాఖ సిబ్బంది సంఘాల సన్నాహక సమావేశం ముందు ధర్నా జరిపాయి

వేతనాల సవరణ కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని, ఎస్. ఎస్ ఆర్. సిబ్బంది సర్వీసులను క్రమబద్ధం చేయాలని కూడా వీరు కోరుతున్నారు.

ఎం. ఏ. ఎకనామిక్స్ ఎం. ఇ. పరీక్షా ఫలితాలు

Following are the results of M.A. (Previous) Economics examination held in July 1974 and M.A. (Final) Economics (Supplementary List) examination held in June, 1974.

M.A. (Previous) Economics

Following have passed: 2471 to
81 83 84 85 87 88 90 91 92 93 94
95 96 97 98 99
2500 01 04 05 06 07 09 10 11 12
13 14 16 17 18 20 23 24 25 26 27
28 30 31 32 35 36 37 38 39 41 42
43 45 46 47 48 49 50 51 52 53 56
57 59 63 64 65 66 67 70 73 74 75
76 79 80 81 83 84 85 86 87 88 89
90 91 93 94 95 96 97 98 99
2600 01 02 04 05 06 08 09 10
12 13 14 16 17 19 20 21 22 23 28
29 32 33 34 36 37 38 45 47 48 50
53 55 59 62 64 69 75 77 79 85 88
90 91 92 93 94 98
2706 09 14 18 20 21 22 24 27 30
32 33 34 35 36 37 38 41 43 44 45
46 47 48 49 51 53 55 57 59 60 61
63 65 66 67 69 71 73 76 78
3028 29 30 31 32 33 and 3035.

M.A. (Final) Economics (Supple List) June '74

First Division in order of Roll Numbers: 593 611 and 627.
Second Division: 577 587 591 596 607 609 614 623 639 651 668 681 688 and 724.
Third Division: 592 620 and 715.
Following is the provisional list of successful candidates of M.E. II (E.C.E. & Mechanical) II-Semester Examinations held in December, 1974:

M.E. (E.C.E.) Final Control Engineering

Roll No. 114, V. Purnachandra Rao has passed the Examination in First Division with Distinction.
Following have passed the Examination in First Division in order of Merit;
Roll No. 111, P. V. Narsimha Reddy.
Roll No. 112, V. Sripathi Rao.
Roll No. 113, Shamkumar Biderker.

M.E. (Mechanical) Final Production Engineering

Following have passed the Examination in First Division in order of Merit:
Roll No. 119, Gangaraju Babu Rao
Roll No. 118, N. Rudelph Divaker Devid.

ఎం. బి. బి. ఎస్.

జనవరి 15వ తేదీ నుండి నూతన బోర్డులు పార. బి.పి ఐదవసంవత్సరం మరియు రాయలసీమ తరగతులు గలవు. బాలికలకు ప్రత్యేక తరగతులు కలవు.

రావూస్ ట్యుటోరియల్స్

బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు.
ఫోను: 51577

(Khan & Sons)

JUPITER
ROLLING SHUTTERS
Approved With
M.E.S. & C.P.W.D.



1-7-378, BAKARAM
HYDERABAD. Ph: 62316
Manufacturers of
Rolling Shutters, Rolling Grills
Collapsible Gates,
Steel Windows, Tubular Trusses,
& Steel Structures etc

భూగర్భజలపరిశోధకులు

వాతావరణ, గ్రామ, పదేశములనుబట్టి పెట్టుబడులతో వ్యవసాయమునకు సరిపడు జలధారము చెప్పగలరు. కొత్త బావులు, గొట్టపు బావులు త్రవ్వుటకు ముందర వీరిని సంప్రదించండి

ఎస్ పి ప్రేమచంద్ రావు బి ఎస్.సి. వాటర్ డవెసర్, కెరాఫ్ ఎల్కా ప్రింటింగ్ ప్రెస్, 8.6.476, హిమాయత్‌నగర్, హైదరాబాద్-29 ఫోన్: 61322

బి ఏ బి కామ్, బి ఎస్‌సి,
పార్టు I మరియు II
మార్చి '75 అక్టోబరు '75
తరగతులు వారి బి.పి ఐదవవి ఉదయం తరగతులు బాలికలకు మాత్రమే సాయంత్రం తరగతులు బాలికలకు మరియు బాలురకు వేరుగానే వేరుగ
రావూస్ ట్యుటోరియల్స్
బ్యాంక్ స్ట్రీట్ హైదరాబాదు ఫోన్ 61517

(Khan & Sons)

పరీక్షకు సిద్ధమవుతూ అందరూ బాలబాలికలతో ఉన్నారు. నీ కుమారుడు నాన్న! నాన్న! అని పలవరిస్తున్నాడు గతాన్నంతా మరిచి నీ దగ్గరకు తిరిగి రాగలవు

ఫోన్: 62568 మీ నాన్న
రాంచంద్రారెడ్డి,
13-7-789
నాదర్‌గుల్, హైదరాబాద్-500024

(B.A.P.)

నూతన జీవితం: నూతన బలం

మీరు బహిష్కరిస్తను ఉత్పత్తులు 25సంవత్సరాల అనుభవం గల డాక్టర్ లాల్ గారు న్యూఢిల్లీ నుండి రిజిస్టరును స్వయంగా సంప్రదించండి. వీరు అన్ని వ్యాధులకు మందులు ఇస్తారు మిమ్మల్ని విముక్తుల చేసారు మందులతోనే కాకుండా ఎలక్ట్రిక్ మెషినతో చికిత్స చేయగలరు వేళలు:- ఉదయం 8-00 నుండి రా॥ 8-00 గంటల వరకు అదివారం కూడా తెరిచి ఉండును

లాల్ డిస్పెన్సరీ
బూరిస్ హోటల్ సమీపంలో తుల్జాభవన్ ఎదుట కాచిగూడ, హైదరాబాద్-27.

(Khan & Sons)

రంటి పిల్లలకు దగ్గు, మలబద్ధకము, అజీర్ణము, అలుబు, కడుపునొప్పి, ఉబ్బసము వంటి బాధలను నివారించుటకు సరియైన మందు అన్నిచోట్ల దొరుకును ధర 0-45 పైసలు.

(PRAVIN INDIA)

బొంబాయి అదివారపు బాడిలో అనేక రకాల పాచీన నాణేల స్వాధీనం

గుప్తంగా ఉన్న లక్షల విలువకల ఆస్తులు కూడా వశపరచుకున్నట్లు ప్రకటన

బొంబాయి, జనవరి 11 (పి టి ఐ)

ప్రముఖ పారిశ్రామిక వేత్తల సంస్థ అధ్యక్షుడి ఇంట్లో దొరికిన అదాయపు పన్ను శాఖ అధికారుల గత రాత్రి ఇక్కడి దాడి జరిపి అనేక పెట్టెల నిండా పాచీన బంగారు, వెండి నాణేలను, గుప్తంగా ఉన్న 20 లక్షల రూపాయల విలువకల ఆస్తులను వశపరచుకున్నారు.

18 గంటలపాటు జరిగిన దాడి అనంతరం రెండు బ్యాంకు లాకర్లకు సీలు వేసారు అత్యంత విలువైన సమాచారంతల అనేక పత్రాలను కూడా వశపరచుకున్నట్లు అదాయపు పన్ను శాఖ ప్రతినిధి చెప్పారు

పాచీన నాణేలలో పురాతన దేశాలకు చెందినవి 17వ, 18వ శతాబ్దాలకు చెందినవి ఉన్నాయి. వాటిలో కొన్ని టూర్కి ఇండియా కంపెనీ కాలం నాటివి కూడా ఉన్నాయి. అమెరికా కెనడా మధ్యకో-సే లియా దేశాల నాణేలు, మాజీ సంస్థానాధీశుల పాంతాల నాణేలు కూడా ఉన్నాయి

ఈ దస్తమనరి పట్టుబడినందుకు పత్రికా ప్రతినిధి అదాయపు పన్ను శాఖ ప్రతినిధి చెప్పారు

ఎక్షిణాఫ్రికానుండి వేలాదిమంది విదేశీ కార్మికుల నిష్క్రమణ

జోహాన్స్‌బర్గ్, జనవరి 11 (ఎ ఎఫ్ పి)

దక్షిణాఫ్రికాలో కెల్లా పెద్ద బంగారు గనియైన ఎవ్రీస్టాట్ తీవ్ర సంక్షోభం చిలరేగడంతో విదేశీయులకు చెందిన వేలాది కార్మికులు సుమారు 6 వేల మంది గనులు, రోలింగ్ మిల్లులలో పనిచేయడం మానివేశారు

అత్యధిక జరిగిన ప్రమాదాలలో ఎనిమిది మంది మృతిచెందారు మరి 21మంది గాయపడారు మరి 6 వేల మంది జోహాన్స్‌బర్గ్ ప్రాంతానికి పత్యేక రైలు సమకూర్చారు

దక్షిణాఫ్రికా గనులలో పనిచేస్తున్న 74,280 మంది కెఫిర్లతో జాతీయులు తమ జీతాలలో 60 శాతం భాగాన్ని బ్యాంకులలో జమచేయాలనే నిబంధన విధించడంతో గత వారం ఈ సమ్మె ప్రారంభమైంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో కుష్ఠువ్యాధి నివారణకు కృషి

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన

వార్ధా, జనవరి 11 (పి టి ఐ)

ప్రపంచ ఆరోగ్య సంస్థ సహాయంతో మనదేశంలో కుష్ఠు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని ఉద్ధృతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న మధ్యాహ్నం ఇక్కడి తెలిపారు

ఇక్కడికి సమీపంలో కల దత్తాపూర్‌లో జాతీయ కుష్ఠు నివారణ సంస్థ ఏర్పాటు చేసిన అఖిల భారత కుష్ఠు వ్యాధి నివారణ సంస్థ కార్యకర్తల మూడవ మహాసభకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభోత్సవం చేశారు.

ప్రధాని నాగపూర్ నుండి ఇక్కడికి హెలికాప్టర్‌లో వచ్చారు.

దత్తాపూర్ కుష్ఠు వ్యాధి నివారణ కేంద్రాన్ని మహాత్మాగాంధీ ఏర్పాటుచేశారు. దీనిని ప్రస్తుతం ఆచార్య వినోబాభావే నిర్వహించుతున్నారు.

మహాత్మాగాంధీ కుష్ఠు వ్యాధిగ్రస్తుడైన పరచూరీ శాస్త్రి సేవాగ్రామ్‌లో చికిత్స చేశారు అయన ఈకుష్ఠు నివారణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఇది మనదేశంలో కెల్లా పురాతనమైనది దీనికి స్వంత వ్యవసాయ క్షేత్రం పాడి కేంద్రం ఉన్నది

కుష్ఠు నివారణ కార్యకర్తలతో వెద్య వృత్తిలో ఉన్నవారు అధికార అనధికార సంస్థలు సహకరించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కోరారు

సారథీ స్టూడియో మూత పడకుండా చూడాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 11

నగరంలోని సారథి స్టూడియో మూత పడే స్థితిలో ఉన్నదనీ, ఈ స్టూడియోను మూత పడకుండా చూడాలని పిల్మ్ స్టూడియోల సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ పి. నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

స్టూడియో మూత పడకుండా ఉండడానికి స్టూడియో యాజమాన్యాన్ని ఆదుకోవాలని లేదా ప్రభుత్వమే స్టూడియో నిర్వహణ బాధ్యతను తీసుకోవాలని ఆయన కోరారు

ఈ స్టూడియోలో ఇప్పటికి సుమారు 500 మంది పనిచేస్తున్నారు. ప్రస్తుతం దీనిలో సుమారు 200 మంది వుద్యోగులున్నారు స్టూడియో మూసివేస్తే వీరంతా నిరుద్యోగులవుతారని శ్రీ నాగేశ్వరరావు తెలిపారు.

రాష్ట్రపతి పాలన, కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు ఈ స్టూడియోను మూత పడకుండా కాపాడగలవని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వీరభద్రుని కోటయ్య విడుదలకై విజ్ఞప్తి

గుంటూరు, జనవరి 11

ఒంగోలు జిల్లా పసుగుంపాడు గ్రామానికి చెందిన శ్రీ వీరభద్రుని కోటయ్య అనబడే వ్యక్తి రాత్రి కుంగోలు పోలీసులు తమ వెంట తీసుకు పోయారని ఆయన కుటుంబీకులు ఆరోపించారు. ఇప్పటివరకు ఆయన ఆచూకీ తెలియలేదని గుంటూరు జిల్లా పౌర హక్కుల సంఘం కార్యదర్శి శ్రీ ఎ. కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు

పోలీసుల శ్రీ కోటయ్యను నానా విధాల హింసలు పెడుతున్నట్టు తోసిందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు

కోటయ్యను తక్షణం విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణి

సోమవారం
13-1-1975

హైదరాబాద్-ఎ

ప్రసారాలు

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40 హనుమకొనాక 6-45 పొలం పనులు 6-55 ఆంధ్ర సమ్మేళనం 7-15 సంస్కృతి పరిదయము 7-30 సంగీతసుధ 7-40 ప్రాంతీయ వార్తలు 7-45 చిత్రసీమ 8-20 పద్మతోరణం 8-25 వి సరస్వతి: వీణ 9-00 సంస్కృతములో వార్తలు 9-05 వార్తలకు 9-10 పసారం సమాప్తి. 9-45 మంత్రంతో సదస్సు: 10-45 ప్రసార సమాప్తి

ప్రసారము

మ॥ 12-05 సంగీతసుధ 12-20 హిందీపాఠము 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1-25 పాడి-పంట 1-30 ఉరదూ సత్యాదేవి 1-69 వాతావరణ సూచన 2-10 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 కెపరహాట్ 5-06 ప్రాంతీయ వార్తలు 6-15 ఉరూలో వార్తలు 6-25 స్థానిక ప్రకటనలు 6-30 వార్తా విహార్ 6-55 మాలా మంచి 7-15 ఇలా వాణి 7-40 పేద్య సమాచారం 7-45 పేరు కోరిన పాటలు 8-15 కర్ణాటక సంగీతం 9-15 సమస్యా భారతి 9-45 రసమయి (విజయవాడ నుండి రిలే) 10-00 కురదా సత్యాదేవి 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారాలు

ఉ॥ 6-30 వందేమాతరం మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-40 ఉత్తర ఆలతేరోజు యువవాణి 7-05 లలిత సంగీతం సి. వి లక్ష్మీరావు 7-20 ఇంపోలోకం 7-30 చిత్రసీమ 7-50 కళాశాల విద్యార్థులకు 8-10 హిందూస్థానీ సంగీతం 8-25 పిల్లగానే 9-00 డి శంకర్‌బాబు 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 1-45 వాద్య సంగీత 2-00 రాగ వైవిధ్య 2-20 పిల్లగానే 2-30 మరాటీ కార్యక్రమము 8-05 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 కథాదర సంగీతం 5-45 ప్రాసమ్ 6-10 పాశ్చాత్య సంగీతం 6-40 చిత్రసీమ 7-05 కర్నాటక సంగీతం వి. వి సత్యనారాయణ వీణ 7-20 మణిమంజరి 7-50 అంగములో కార్యక్రమము 8-05 డి కృష్ణమాచారి 8-25 వాద్యసంగీత 8-40 సుగమసంగీత 9-00 డి శంకర్‌బాబు 9-30 సుగమసంగీత 10-30 ప్రసార సమాప్తి

వాణీ కార్యాలయం విజయవాడకు మార్పు

విజయవాడ, జనవరి 11

శుక్రవారం మధ్యాహ్నం నుండి ఆకాశవాణి కేంద్రంలో ఉన్న ఆకాశవాణి తెలుగు కార్యక్రమాలను గురించి వివరించే పత్రిక వాణి కార్యాలయం ఇప్పుడు విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి మార్చారు ఈ కార్యాలయం ఆకాశవాణి విజయవాడ కేంద్రం భవనంలో ఏర్పాటైంది ప్రస్తుతం ఈ కేంద్రం సీనియర్ డాక్టర్ ఈ పత్రికకు సంపాదకులు

విజయవాడ నుండి విడుదల ఈ పత్రిక మొదటి సంచికను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కొత్తపల్లి రామయ్య ఈనెల 21వ తేదీ సాయంత్రం ఆవిష్కరించి విడుదల చేస్తారు ఈ సందర్భంగా జరిగే సమావేశానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతులు శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు అధ్యక్షత వహిస్తారు.

వాణి పత్రిక రెండు దాయలు. ఏజంటు ఇక్కడ ముందు నుండి పనులు కోసం వాణి పత్రికా సంపాదకులు ఆకాశవాణి కేంద్రం విజయవాడ-10 అన్న చిరునామాకు వ్రాసుకోవలసి ఉంటుంది.

35సం॥ అనుభవం
దరి బీజము బుడ్డలు బీజకులు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
మరిన్ని వివరములకు:
రమ్ అండ్ కంపెనీ అనుపత్రి
గౌరిగూడ నియ బస్ డిపో ఎదుట,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆంధ్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

ధర్మ విజయమ్ము

ధర్మ విజయం సాధించాలంటే—మీరు తప్పనిసరిగా ఉండవలసిన పత్రిక
ధర్మ విజయం సాధించాలంటే—మీరు తప్పనిసరిగా చందాదారులు కావలసిన పత్రిక
ఉచిత పత్రికకు వ్రాయండి: 15-4 సిటీ, హైదరాబాద్ 600028

(Kriehi)

క్రిక్కిరిసిన ఆనందం — సంతోషమైన అనుభవం
ప్రతిరోజు రాత్రి 7 గంటలకు

అఖిలభారత చీరల ఎగిబిషన్

అఖిలభారత చీరల తయారీదార్ల గొప్ప సంచార యూనిట్

మిల్లు రేటుకు వివరణతో అమ్మబడినవి

ఖనారసి చీరలు — ఆర్గంజా — నైలెక్స్ — ఉంబ్రీ — కోటా — బాంబే ప్రింటు — హోమ్‌స్పన్ మరియు ఇంకా ఎన్నో రకాలు

వేళలు: ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు (మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు లంచ్ విరామం) (ఆదివారం మరియు సంక్రాంతి రోజుల తేదీలు మినహాయించబడును)

ప్రదేశం: నియో మైసూర్ లేఫ్ కాంపౌండ్
నాంపల్లి సినిమా రోడ్ హైదరాబాద్

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ
మూడవ డ్రా
ప్రతి సీరీసుకు
రు. 3,62,000
4639 బహుమతులలో
1 మొదటి బహుమతి:
రు. 1,00,000
కన్సోలేషన్ బహుమతులు: ఒక్కొక్కటి రు. 2,500
2 రెండవ బహుమతులు: ఒక్కొక్కటి రు. 10,000
కన్సోలేషన్ బహుమతులు: ఒక్కొక్కటి రు. 500
10 మూడవ బహుమతులు: ఒక్కొక్కటి రు. 1,000
కన్సోలేషన్ బహుమతులు: ఒక్కొక్కటి రు. 50
200 నాల్గవ బహుమతులు: ఒక్కొక్కటి రు. 100
కన్సోలేషన్ బహుమతులు: ఒక్కొక్కటి రు. 10
4000 ఐదవ బహుమతులు: ఒక్కొక్కటి రు. 50
కన్సోలేషన్ బహుమతులు లేవు
బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గ్యారంటీ చేయబడినవి

12th Century A.D. Temple Bell
from Kolanupaka A.P.
Courtesy: State Museum A.P.

డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
5-8-55, నాంపల్లి స్టేషన్‌రోడ్
హైదరాబాద్-500001

డ్రా తేదీ: 23, 1975
టికెట్టు ధర: రు. 5 మాత్రం

రెండవ డ్రా
అదృష్టదేవత వరించురోజు
ఆశావల్లిక పలించురోజు
ఈ రోజే నోయ్ ఈ రోజే నోయ్
కాలము: ఉదయము 10-30 గంటలకు స్థలము: పబ్లిక్ గార్డెన్స్ హైదరాబాద్.
శ్రీ పి. వి. రావు, యం. పి. గారి ఆధిపత్యమున మన్న కమిటీ వర్యనేతృత్వంలో ద్రా జరుపబడును.
అందరికి స్వాగతము

Printed by K. R. Pattabhiram at the Proprietor of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher K. R. Nandagopal L.M.E.E. Editor Gora Sastry